జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 09 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 185 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:26 PM. దిన ఆనందాది యోగము : సిద్ధి యోగము , ఫలితము: ధనప్రాప్తి , దైవ దర్శనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బీహార్‌లో సర్ ప్రక్రియలో ఆధార్ చెల్లుబాటు

- ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణించాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర

మిగతా1 2లో..

## సీఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు..

బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీం కోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన

మిగతా 2లో..

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..
- ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..
- వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి): జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్‌ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం

మిగతా 2లో..



## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

ఎంపిలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి వినతి

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తొలి ఓటు వేయనున్న మోదీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్8(ప్రజాజ్యోతి): ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు- సభ్యులను కోరారు. దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని, తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని అన్నారు. కొన్ని దశాబ్దాల పాటు- ప్రజాసేవలో

మిగతా 2లో..

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బీఆర్‌ఎస్

ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం

హైదరాబాద్,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్‌ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు- తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి

మిగతా 2లో..

## కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

సీఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

మహబూబ్‌నగర్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు.సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

మిగతా 2లో..

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- ఎట్టిపరిస్థితుల్లోమూసీ ప్రక్షాళన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్ముడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- ప్రజల దాహార్తిని తీర్చుతామన్న సీఎం రేవంత్‌రెడ్డి
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపన




హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు- సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో

మిగతా 12లో..

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని,

మిగతా 12లో..

## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

అందరితో చర్చించిన తరువాతే కేసీఆర్ నిర్ణయం

కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా

మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోీఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి

మిగతా 12లో..




## అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

లాంచనంగా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్‌ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ- కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు

మిగతా 12లో..

## బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

8మంది ఉపాధ్యక్షులుగా నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు- 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి -ట్రెజరర్, మరొకరు జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్,

మిగతా 12లో..

# తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

- డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు
- అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా

మిగతా 12లో..

## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్

- పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్‌ఎస్
- మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది
- రాహుల్‌ను ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి
- టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన

మిగతా 12లో..

# తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ

బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి




హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి.

మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్లపై ముందే చెప్పాం

బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని

మిగతా 12లో..

# సంపాదకీయం

## లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్దిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ది ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఆస్తుల తాకట్టు–, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు– రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.




# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక


మొదటిపేజీ తరువాయి..

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు– లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ–చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్‌డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్‌డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్‌డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్‌ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్‌ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు– మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు– రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు– వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు– సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు– వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు– వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు– సాధించారు. ఈసారి ఎన్‌డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు– సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు– పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు– చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు– వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

మొదటిపేజీ తరువాయి..

అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే సరిపెట్టు–కోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు.సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే.. పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు. తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు– వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు– హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.



## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

### బీజేపీతో బీఆర్ఎస్ లోపాయకారి మద్దతు
### రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం
### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎటువైపో చెప్పాలి
### మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి): కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు.
సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు– ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు– ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మకై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

## ట్రంప్ పాదరసం లాంటివాడు

### ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం
### ట్రాంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి
### కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి): ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని తెలిపారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్(ఉ÷ఎశ ఃుసషపూ) కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉందని థరూర్ మాట్లాడారు. ?భారత్ విషయంలో తప్పు చేశానని ట్రంప్‌నకు అర్థమైంది కాబట్టే స్వరం మార్చారని ఇండియా మాజీ దౌత్యవేత్త కేపీ ఫాబియన్ అన్నారు. దూకుడుగా ముందుకెళ్లి తప్పుచేసినట్లు ట్రంప్ గ్రహించారని పేర్కొన్నారు. రష్యా చమురుకొంటే 25 శాతం అదనపు సుంకం విధించడం ట్రంప్‌నకు ఆశించిన ఫలితం ఇవ్వలేదన్నారు. 'ట్రంప్ వ్యాఖ్యలకు తగినట్లు–గా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. కానీ, దీనితోనే వివాదం ముగిసిపోయిందనే నిర్ధరణకు రాకూడదు. ఇండియా ఎప్పటికీ ఇండియాగానే ఉంటు–ంది. ఇండియా నాగరిక దేశం. భారత్ మరే ఇతర దేశాన్ని అనుసరించదు. ప్రతిఒక్క దేశంతో స్నేహ సంబంధాలు కోరుకుంటు–ంది. వ్యాపారం చేస్తుంది. కానీ, ఇతరుల ఆదేశాలకు తలొగ్గదు' అని ఫాబియన్ చెప్పారు.

## బీహార్‌లో సర్ ప్రక్రియలో ఆధార్ చెల్లుబాటు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ పక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం స్పెషల్ సర్ డ్రైవ్ చేపట్టింది. ఓటరు జాబితాలను సమగ్రంగా సవరించడానికి, నవీకరించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పక్రియ. సర్ ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన లేదా నియోజకవర్గం మారిన ఓటర్ల పేర్లను తొలగించడం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో ఓటర్లు తమ గుర్తింపు కోసం సర్ ఫారమ్‌తో పాటు– 11 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి అధికారులకు సమర్పించాలి. ఈ 11 గుర్తింపు పత్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ వంటి పత్రాలు ఉండగా.. ఇందులో ఆధార్ కార్డును చేర్చలేదు ఎన్నికల సంఘం. గుర్తింపు పత్రాల్లో ఈసీ ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్ పక్రియలో ఆధార్ కార్డును 12వ గుర్తింపు పత్రంగా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని ఆదేశించింది. అయితే.. ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా పనిచేయదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓటర్లు సమర్పించిన ఆధార్ కార్డులు నకిలీవి కాదని నిర్ధారించుకోవడానికి వాటి వాస్తవికతను ఈసీ పరిశీలించవచ్చని పేర్కొంది. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో చేర్చాలని ఎవరూ పోల్స్ సంస్థను కోరుకోవడం లేదని కూడా స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు సర్ డ్రైవ్‌లో ఓటర్ల నుంచి ఆధార్ కార్డులను స్వీకరించనందుకు అధికారులకు జారీ చేసిన షో–కాజ్ నోటీ–సులపై సుప్రీంకోర్టు ఈసీఐ నుంచి వివరణ కోరింది. ఈసీఐ తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది మాట్లాడుతూ.. ఆధార్ సమర్పించకుండాఈసీని ఎవరినీ నిరోధించలేదని తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగిందో తెలుసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## సీఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు..

మొదటిపేజీ తరువాయి..



పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటు–ంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ ఆలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

అవలంభించాలని చూస్తున్నట్టు– సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు–, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు–గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్– బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ–వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్– బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి

– అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, (ప్రజాజ్యోతి) : విద్యార్థులంతా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జుమ్మేరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు అధికారులకు స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్య వల్ల మనిషి ప్రయోజకుడిగా మారుతాడని వివరించారు. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని తెలిపారు. పలు నీతి కథల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపారు. అనంతరం వారోత్సవ కార్యక్రమాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో డి. భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల మూసివేత, ప్రభుత్వ బడుల ప్రోత్సాహం

– సంపూర్ణ అక్షరాస్యతే ధ్యేయం



నిర్మల్, సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యతే సమ సమాజ నిర్మాణం. ప్రభుత్వ బడులు బాగుపడాలన్న సంపూర్ణ అక్షరాస్యత సాధించాలన్న మంత్రులు ఎంఎల్ఏలు పార్లమెంట్ సభ్యులు సర్పంచులు కౌన్సిలర్లు అధికారులు టీచర్లు తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లోనే చదివించాలి అలా చేయని ఉద్యోగులను తొలగించాలి.అలా చేయని మంత్రులను ఎమ్మెల్యేలను ఎంపీలను సర్పంచులు కౌన్సిలర్లు ను అనర్హులుగా చేయాలని రాజ్యాంగ పరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇలా చేయాలని అలహాబాద్ హైకోర్టు గత నెల 18న తీర్పునివ్వడం జరిగింది ఇందులో జడ్జిల పిల్లలు కూడా ఉండడం గమనార్హం .ఇలా చేయడం ద్వారా టీచర్లు సక్రమంగా చదువులు చెప్పడం ప్రభుత్వం వసతులు సౌకర్యాలు కల్పన పై దృష్టి పెట్టడం సంపూర్ణ అక్షరాస్యత అందరికీ చదువు సమాన చదువు బీద పేద మధ్య దనిక పిల్లలందరికీ ఒకే రకమైన చదువు అందటం సమాన అవకాశాలు సమాన సమాజం అభివృద్ధి జరుగుతుంది. అందుకు ప్రైవేట్ విద్యాసంస్థల మూసివేశ దిశగా ప్రభుత్వ బడులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ముందుకు కొనసాగాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య పాల్గొన్నారు.

## బజార్ హత్నూర్, జవహర్ నగర్ కాలనీవాసులు, పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

– విషయం, మా కాలనీకి చెరువు కట్టతో ఉన్న అపాయం, ఇరుపక్కల రోడ్లు డ్రైనేజీలు. హై లెవెల్ బ్రిడ్జి గురించి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం
– 40 సంవత్సరాల నుండి పట్టించుకోని ప్రభుత్వాలు. నాయకులు.
– మా యొక్క సమస్యలు తీర్చండి సార్లు. అని కోరుతున్న కాలనీవాసులు



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 8 సెప్టెంబర్ : బజార్ హత్నూర్ మేము అనగా బోత్ నియోజకవర్గ బజారత్నూర్ మండల కేంద్రం లోని జవహర్ నగర్ కాలనీవాసులం అను మేము. మీతో విన్నవించునది ఏమనగా 1989 సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మాకు ఇండ్లు కట్టించడం జరిగింది. అయితే ఇండ్లు కట్టిన పది సంవత్సరాలకు మా కాలనీ పక్కన ఒక చెరువు కట్టను నిర్మించడం జరిగింది అనగా 1999 సంవత్సరంలో మొదలు పెడితే 2002లో చెరువు కట్ట పనులు పూర్తయ్యాయి ఈ యొక్క చెరువు కట్ట మా ఇండ్లకు కేవలం 150 మీటర్ల దూరం మాత్రమే ఉంది మొదట్లో చెరువు కట్ట తో ఏ అపాయం లేకపోయినా గత పది సంవత్సరములుగా మా కాలనీకి ఆపాయం అనేది ఏర్పడింది ఎలాగంటే ప్రతి వర్షాకాలం భారీ వర్షాల కారణంగా రకరకాల విష సర్పాలు ఇండ్లలోకి వచ్చి మాటు వేస్తున్నాయి. పాము కాటుకు మరణించిన సంఘటనలు కూడా జరిగాయి. అడవి పందులుకూడా వస్తున్నాయి. చెరువు పూర్తిగా నిండుతుంది చెరువు కట్ట కూడా బలహీనమై కొంచెం పాడవడం జరిగింది మరియు మాకు వర్షాలు పడిన రోజు కాలనీ చుట్టూ భారీగా నీళ్లు చేరి వరదలు రావడంతో లో లెవెల్ బ్రిడ్జి ఉండడం వల్ల వాగు పొంగిపొర్లుతుంది. మేము మార్కెట్కు గానీ ఎలాంటి అపాయాలు జరిగిన స్థానిక దవాఖానకు పోలేని పరిస్థితి. జవహర్ నగర్ ముత్యంపేట్ కాలనీ వారంతా నిద్ర లేకుండా ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని భయంతో ఎక్కడ చెరువు కట్ట పోతుందో అని భయంతో బ్రతుకుతున్నాం మరియు చేరువు యొక్క వరద నీరు వర్షపు నీరు డ్రైనేజీలు లేక పోవడంవల్ల వర్షపు నీరు ఎటు వెళ్లలేక నీరు మొత్తం కాలనీ చుట్టూ చేరడంతో 40 సంవత్సరాల ఇండ్లు కాబట్టి వర్షపు నీరు చుట్టూ ఉండడం వల్ల గోడలు పూర్తిగా నానిపోయి ఉండడం వల్ల ఎక్కడ ఇండ్లు కూల్తాయో అన్న భయభయంతో బ్రతుకుతున్నాము. 40 సంవత్సరాల కాలంలో ఎన్ని ప్రభుత్వాలు మారాయి ప్రభుత్వాలకు ఎంపీ ఎమ్మెల్యేలకు ఎమ్మార్వోలకు ఎంపీడీవోలకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది కానీ మా యొక్క ఈ రెండు కాలనీలవాసులకు నాయకులు అధికారులు పట్టించుకోవడం లేదు.జవహర్ నగర్ కాలనీలో 80 కుటుంబాలు అనగా 340 మంది జనాభా మరియు ముత్యంపేట్ కాలనీ లోని 200 మంది జనాభా ఉంది ఈ సమస్యలను తెలియజేయడానికి కలెక్టర్ ముట్టడి చేయడం జరిగింది. కలెక్టర్ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కూడా కలిసి బ్రిడ్జి ప్రస్తావన గురించి కాలనీలోని సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. తప్పకుండా మీ సమస్యను పరిష్కరిస్తామని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.

## డిమాండ్లు పరిష్కారం కోసం ఈనెల 15న కోల్ ఇండియా హెడ్డాఫీస్ కలకత్తా వద్ద భారీ ప్రదర్శనకు సిద్ధమవుతున్న బొగ్గు విశ్రాంత ఉద్యోగులు

నిరసనకు పిలుపునిచ్చిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్





మంచిర్యాల, 8, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : డిమాండ్లు పరిష్కరించాలని ఈనెల 15న కోల్ ఇండియా హెడ్డాఫీస్ ముందు కలకత్తాలో భారీ ప్రదర్శన నిర్వహించాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు పేరుకు కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. దేశానికి వెలుతురు ప్రసరింప జేసేం దుకు తమ జీవితాలను పణంగా పెట్టిన కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు క్రమ్ము కుంటున్నాయి. గౌరవ ప్రదమైన జీవితం కొనసాగాలంటే ఆర్థిక భద్రత,వైద్య సౌకర్యాలు అవసరం. ఈ అవసరాలను తీర్చడానికి బొగ్గు విశ్రాంత ఉద్యోగులు నిరసన బాట పట్టక తప్పలేదు. వివిధ కారణాలతో పదవి విరమణ పొందిన కోల్ ఇండియా, సింగరేణిలో పనిచేసిన బొగ్గు విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం–1998 ప్రకారం 27 సంవత్సరాల క్రితం కనీస పెన్షన్ 350 నిర్ణయించారు. కనీస పెన్షన్ 350 కు నేడు కనీసం గ్యాసు కూడా రావ్వడం లేదు. పెరిగిన నేటి ధరలకు అనుగుణంగా "కరువు భత్యం" ఇతర సంస్థల్లో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్‌తో పాటు చెల్లిస్తున్నారు. దాంతో వారి ఆర్థిక బాధలకు ఉపశమనం లభిస్తోంది. కానీ బొగ్గు విశ్రాంత ఉద్యోగులుగా పెన్షన్ తీసుకుంటున్న వారికి ఈ కరువు భత్యం కలిపి పెన్షన్ ను చెల్లించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కావచ్చు, జాతీయ స్థానికి కార్మిక సంఘాలు ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో ఇక తప్పని పరిస్థితిలో నిరసన పోరుకు దిగుతున్నారు. అనుగుణంగా "కరువు భత్యం" లేని పెన్షన్ పెరగకపోవడం వలన దేశ వ్యాప్తంగా ఐదు లక్షల పెన్షన్దారులు దారిద్ర్య రేఖ దిగువున జీవిస్తున్నారు.ఎన్నో సార్లు పెన్షన్ పెంచాలని, మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని కేంద్ర మంత్రులకు, రాజకీయ నేతలకు వినతులు సమర్పించినను ఆశాజనక చర్యలు ప్రభుత్వాలు చేబట్టలేదు. పార్లమెంట్ ప్రతిపాదించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను కూడ అమలుపరుచుటలేదు. కావున 2007కు ముందు రిటైర్ కాబడిన వారికి 500 శాతం పెన్షన్ పెంచాలని, వినియోగదారుల ధర సూచికను బట్టి కరువు భత్యంతో అనుసాధించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి పెన్షన్ సవరణ జరపాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ రద్దు చేసి బొగ్గు మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, కోల్ ఇండియా, సింగరేణి, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, కోల్ ఇండియా, సింగరేణి వార్షిక లాభాల్లో 2 నుంచి 3 శాతం వరకు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి, కేంద్ర బడ్జెట్ కోల్ పెన్షన్ ఫండ్ కేటాయించాలని,కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని,విశ్రాంత ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం అమలు పరచాలని, మెడికల్ బిల్స్‌లో రియంబర్స్మెంట్ చెల్లింపులో జాప్యం నివారించాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని సెప్టెంబర్ 15న కోల్ ఇండియా హెడ్డాఫీస్ ముందు కలకత్తా భారీ ప్రదర్శన నిర్వహించాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు పేరుకు కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సిద్ధమవుతున్నారు.

## వాంకిడిలో ముస్లింల శాంతి ర్యాలీ-ఘనంగా మిలాద్ ఉన్ నబీ





ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా క్రైమ్ రిపోర్టర్ ప్రతినిధి సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మహమ్మదీ ఆ మజీద్ నుండి పలు విధుల గుండా మండల కేంద్రంలోని ఈదుగా వరకు ముస్లింలు భక్తిశ్రద్ధలతో శాంతి ర్యాలీ (జులుస్)నిర్వహించారు. ముస్లిం మైనార్టీ కమిటీ వాంకిడి మండల అధ్యక్షుడు షేక్ హమీద్ చేతుల మీదుగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకుంటాన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సర్వ మానవ సమానత్వం, శాంతి, స్థాపనే లక్ష్యంగా సాగిన మహమ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం మసీదు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని వాంకిడి ఎస్ఐ ఆధ్వర్యంలో ర్యాలీకి పోలీస్ బందు బస్ ను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, యువకులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఎప్పుడు విద్యార్థుల భవిష్యత్తుపైనే దృష్టి పెడతారు

మంచిర్యాల ఆర్య వైశ్య సంఘం (ఆవోపా) నాయకులు



మంచిర్యాల, 8, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : ఉపాధ్యాయులు ఎప్పుడు విద్యార్థుల భవిష్యత్తుపైనే దృష్టి పెడతారని ఆర్య వైశ్య సంఘం (ఆవోపా) నాయకులు అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మంచిర్యాల అవోపా ఆధ్వర్యంలో 25 మంది ఉపాధ్యాయులకు పట్టణంలోని హైలైఫ్ రెస్టారెంట్‌లో ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులు చెట్ల రామన్న, కాసం మల్లికార్జున, సంతోషి రాని, బాలాజీ, కొండ వైకుంఠం, సామ నర్సయ్య, గుల్బమ్ శ్రీధర్, సరిత, నార్ల సరిత, శంకర్, కవిత, అజయ్, కృష్ణ మోహన్, గోలి మనోహర్, గంప శ్రీనివాస్, వల్లపు సుగుణకర్, సత్యేంద్రకుమార్, సంతోషాలను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఘనంగా సన్మానించారు. బోకేలు ఇచ్చి,శాల్వాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అవోపా నాయకులు మాట్లాడారు మాతృ దేవో భవః, పితృ దేవో భవః అన్నట్టుగానే ఆచార్య దేవో భవః అని గౌరవంగా భక్తి భావంతో ఉపాధ్యాయులను చూస్తామని అన్నారు. దేశ, విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందన్నారు. క్రమశిక్షణ గల పౌరులుగా విద్యార్థులను సమాజంలో తీర్చిదిద్దటంలో ప్రధానమైన పాత్ర ఉపాధ్యాయులదన్నారు. ఆవోపా ఆధ్వర్యంలో 25 మంది ఉపాధ్యాయులను ఘనంగా శాలువులతో సత్కరించి, వారిపట్ల గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, పాత కాలంలో తామంతా ఉపాధ్యాయుల పట్ల ఎంతో గౌరవంగా, బిడియం, వినయంతో నడుచుకునే వారమని, పుస్తకాల్లో ఉన్న చదువుతో పాటు సమాజంలో ఎలా ఉండాలో కూడా నేర్చుకున్నామని, కాలం మారిందని, మారుతుందని, దీంతో పాటు ఉపాధ్యాయుల పట్ల కొంత మేరకు గౌరవం తగ్గడం బాధాకరమని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుపైనే దృష్టి పెడతారని, ఏ సందర్భంలోనూ కూడా విద్యార్థుల పట్ల ద్వేషం ఉండదని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి గొప్ప వాడే, ఉన్నత స్థాయికి చేరుకోవాలని, దేశానికి, సమాజానికి, తల్లితండ్రులకు పేరు, ప్రఖ్యాతులు తేవాలని మనస్పూర్తిగా కోరుకుంటామని అన్నారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లల పట్ల దృష్టి పెట్టాలని, చెడు మార్గంలో పోకుండా మాతో పాటు వారికి భాధ్యత ఉంటుందని, తల్లిదండ్రుల సహకారం కొద అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్. పట్టణ అధ్యక్షులు నేరెళ్ల శ్రీని వాస్. కార్యదర్శి రావి రమేష్, కోశాధికారి దొడ్డ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పల్లెర్ల శ్రీహరి, గుండా సుధాకర్ ఇతర అవోపా సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో దసరా దగ్గర పడుతున్న ఇంకా లాభాల వాటా ప్రకటన చేయకపోవడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు సిగ్గుచేటు


– సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి
– లాభాలు ప్రకటన వాటా చెల్లింపుక 15న ధర్నా





మంచిర్యాల, 8, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణిలో దసరా పండుగ దగ్గర పడుతున్న ఇంకా లాభాల వాటా ప్రకటన చేయకపోవడం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు సిగ్గుచేటని వెంటనే యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటన చేసి కార్మికులకు చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి అన్నారు శ్రీరాంపూర్ లోని ఆర్ కే –5 గని లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మీడివెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 15 వ తేదీన లాభాలు ప్రకటించాలని 35 శాతం వాట చెల్లించాలని డిమాండ్ చేస్తూ అన్ని జిఎం ఆఫీస్ ల ముందు చేపట్టిన ధర్నా విజయవంతం చేయాలని, అలాగే ఈనెల 11, 12 తేదీలలో స్వంత ఇంటి పథకంపై సిఐటియు నిర్వహిస్తున్న అభిప్రాయ సేకరణలో భాగంగా నమూనా బ్యాలెట్ నిర్వహిస్తున్నందున సొంత ఇంటికి అనుకూలంగా కార్మికులు యూనియన్లకాతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని యాజమాన్యానికి ప్రభుత్వానికి సొంతింటి కల నెరవేర్చకపోతే దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమనే సూచనలు పంపించాలన్నారు . ఒకవైపు ప్రతిపక్షాలు ఆందోళనలు ధర్నాలకు పిలుపునిస్తుంటే యాజమాన్యంపై గతంలో పోరాటాలు చేసిన గుర్తింపు ,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఇప్పుడు వినతి పత్రాలకు పరిమితమయ్యారని, ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని యాజమాన్యంపై పోరాటం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బ్రాంచ్ నాయకులు వెంగళ శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్,ఇప్ప నరేష్, సిహెచ్ తిరుపతి,పోతు వెంకటేష్, ఇతర నాయకులు, పిట్ నాయకులు పాల్గొన్నారు .

## ఓదా నందం ఉరివేసుకొని ఆత్మహత్య



రెబ్బెన, సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : కొమురం భీం జిల్లా రెబ్బెన మండలం ఇంద్రనగర్ గ్రామానికి చెందిన వడ్లూరి, ఓ దానందం ఉరి వేసుకుని ఆత్మహత్య పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న ఇసుక పక్కదారి!

– రాష్ట్రాల సరిహద్దులు దాటింస్తూన్న అక్రమ ఇసుక దారులు



ఆసిఫాబాద్ కొమురం భీం క్రైమ్ రిపోర్టార్ సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి : తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఇసుకను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్న అక్రమార్కులు – మహారాష్ట్ర కు రాష్ట్రానికి తరలించి వేలాది రూపాయలకు విక్రయిస్తున్న వైనం. నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు ఇక్కడి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు ట్రాక్టర్లల్లో ఇసుకను నింపి సరిహద్దులను దాటించి మహారాష్ట్ర రాష్ట్రంలో వేలాది రూపాయలకు విక్రయిస్తూ దందాకు తెరతీశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఉచిత ఇసుక పక్కదారి పట్టించి :తెలంగాణ లో నిరుపేదల ఇళ్ల నిర్మించుకునేందుకు ఎక్కడి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకున్నటువంటి కొంతమంది అక్రమార్కులు ట్రాక్టర్ ల్లో ఇసుకను నింపి సరిహద్దులు దాటించి తెలంగాణలో వేలాది రూపాయలకు అమ్ముతూ దందాకు తెరతీశారు. ఆసిఫాబాద్ మండలం లోని భీంపూర్ చొరపెల్లి వాగు నుంచి ప్రతి రోజు 20 – 30 ట్రాక్టర్ల ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది ఆదివారం లేదు సోమవారం లేదు సమయంలో సందర్భంగా లేకుండ రాత్రి పగలు అనే తేడా లేకుండా కొందరు వ్యాపారులు ట్రాక్టర్లో ల టన్నులకు పైగాఇసుక నింపి గుట్టుచప్పుడు కాకుండా సరిహద్దు దాటిస్తున్నారు. వాంకిడి పోలీసు, రవాణాశాఖ చెక్‌పోస్టులు ఉన్నప్పటికీ వారి కన్నుగప్పి అక్రమార్కులు ఇసుక ట్రాక్టర్ లు తరలిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలోనే ఈ లారీలు రాష్ట్రాల సరిహద్దులు దాటుతుండగా వారినే అడ్డుకునే నాథుడే కరవయ్యారు. మహారాష్ట్ర కు భారీగా తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ కు సుమారు 6

8వేల రూపాయల నుంచి రూ.10000 వరకు విక్రయిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైన అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నాను ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అందెచేలా చూడాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు. దుర్గం దినకర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో జిల్లా రెవెన్యూ మైనింగ్ పోలీస్ శాఖ అధికారులు విఫలమవుతున్నారు జిల్లాలో ఇసుక మాఫీ అనేది చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముతున్నట్టుగా ఉంది, ఇందిరమ్మ ఇంటి పేరుతో ఇసుక అనేది ఇతర జిల్లాకు తరలిపోతుంది ఈ ఇసుక మాఫీ అరికట్టడంలో అధికారులు ఎందుకు మీన వేషాలు వేస్తున్నారో అర్థం కావడం లేదు ఏదో తూతు మంత్రంగా ఎక్కడో ఒకచోట ఒకటో రెండో ట్రాక్టర్లను బట్టి కేసులు నమోదు చేయడం తప్ప ఇసుక మాఫీయ అనేది పూర్తిస్థాయిలో అరికట్టడంలో ఇక్కడున్న జిల్లా అధికార యంత్రాంగం అంతా విఫలమైందని సిపిఎం పార్టీగా భావిస్తున్నాం. కావున ఇసుక మాఫిని అరికట్టాలని సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తా ఉన్నాం...దుర్గం.దినకర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

## భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

– కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 8, (ప్రజాజ్యోతి) : నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి. నిన్న రాత్రి వరకు సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిమజ్జనం ఉత్సవాల ముగిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిమజ్జన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన ఎక్కడా లోటుపాట్లు లేకుండా కార్యక్రమం పూర్తయింది తెలిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, అగ్నిమాపక, ఆరోగ్య, ట్రాన్స్‌పోర్ట్ వంటి విభాగాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, గణేష్ ఉత్సవ కమిటీలు సమిష్టిగా పనిచేయడం వల్లే ఈ సాంప్రదాయ కార్యక్రమం విజయవంతమైందని కలెక్టర్ అభినందించారు. వినాయక సాగర్‌లో నిమజ్జనానంతరం పారిశుధ్య చర్యలను వేగంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీసు సిబ్బంది, గణేష్ కమిటీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో లక్ష్మికాంత్ రావ్



సారంగాపూర్, సెప్టెంబర్ 08, ప్రజాజోతి : సారంగాపూర్ మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ లక్ష్మి కాంత రావు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ పై చర్చించరు. మండలంలో పోలింగ్ బూత్ పాతవి 76 ఉండగా ఒక పోలింగ్ బూత్ పెరిగిందని అన్నారు.పోలింగ్ బూత్ పొనుకూరు (స్వర్ణ) 77 చేరుకున్నయని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, మార్కెట్ డైరెక్టర్ ఆత్రం నాగోరావ్, బిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ సర్పంచ్ దేవి శంకర్, బిజెపి పార్టీ నుండి మండల అధ్యక్షులు కాల్వ నరేష్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నారాయణ అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు పడిగాపులు




దేవరకద్ర సెప్టెంబర్ 8 ప్రజా జ్యోదేవరకద్ర మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు పడిన కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగల్ విండో కార్యాలయం వద్ద తెల్లవారుజామున రైతులు ఏరియా కోసం భారీ ఎత్తున క్యూలో నిలబడ్డారు. ఒక్కొక్క రైతు ఒకటి రెండు లేదా యూరియా బస్తాలు తీసుకొని వెళ్లడం జరుగుతుంది. గత వారం రోజుల నుంచి యూరియా లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం స్పందించి సోమవారం సొసైటీ కి యూరియా మంజూరు కావడంతో రైతులు ఉదయం నుంచి బారులు నిలబడ్డారు యూరియా కోసం రైతన్నల ఆవేదన ఇంత అంత కాదు. ప్రభుత్వం వెంటనే యూరియా మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంపీడీవో






దేవరకద్ర సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి మండల పరిధిలోని కోయిల్ సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 అండర్ 17,69 వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడల పై ఎక్కువ శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బలరాం, నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులువిద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

- సమస్యలను సత్వరమే పరిష్కరించడం మా బాధ్యత
- జిల్లా ఎస్పీ డి జానకి




మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 8. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి మొత్తం 18 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి. జానకి స్వీకరించారు ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్ లో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా చేయాలని తెలిపారు. చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం నుండి వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని అన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరగేలా కట్టుబడి ఉంటామని పారదర్శకతతో పనిచేయడం పోలీస్ విభాగం ప్రధాన ధ్యేయమని తెలిపారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 44 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు లైఫ్ జాకెట్‌లు పంపిణీచేసిన ఎస్సై నందీకర్



మల్దకల్ సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి డివిజన్): మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామంలో ఉన్న రిజర్వాయర్‌లో జీవనోపాధి మత్స్యకారులకు సోమవారం మల్దకల్ ఎస్సై నందీకర్ లైఫ్ జాకెట్లనుపంపిణీ చేశారు. స్వంత ఖర్చులతో పదివేల రూపాయలతో నాణ్యతమైన లైఫ్ జాకెట్ లను తీసుకొని తాటికుంట రిజర్వాయర్ దగ్గరికి చేరుకొని చేపల వేటగాళ్లకు లైఫ్ జాకెట్ల ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నందీకర్ మాట్లాడుతూ,గత వారం క్రితం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు, సంధ్య దంపతులు జీవనోపాధి నిమిత్తమై చేపల వేటకై వెళ్లిన సమయంలో వారికి లైఫ్ జాకెట్ లు లేకపోవడంతో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. అలాంటి సంఘటనలు మరోసారి జరుగకుండా గ్రామానికి చెందిన చేపల వేటగాళ్లకు నా వంతుగా ఐదుమంది చేపల వేటగాళ్లకు ఐదు జతల లైఫ్ జాకెట్ లు ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చేపల వేట కై వెళ్లిన సమయంలో నీటి ప్రవాహాన్ని గమనించి జాగ్రత్తగా వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ తిప్పారెడ్డి, ఇస్మాయిల్, హోంగార్డు శ్రీను, మత్స్యకారులు గోపాల్, కుర్వ వెంకటన్న, బడెన్న, భీముడు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేకతార్

- కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ఫర్టిలైజర్ యాజమాన్యులు - కొందరు అధికారులు ఫర్టిలైజర్ డీలర్లకు కొమ్ముకాస్తున్నారు
- రైతుల దగ్గర నుంచి దొరికినంత దోచుకుంటున్నారు - రైతుల అరిగోస అధికారులకు పట్టదా




మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 8. కలెక్టర్ ఆదేశాలు బెకతార్ కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూహూ కొందరు అధికారులు ఫర్టిలైజర్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నారు. గత నెల 29 తేదీనాడు జిల్లావ్యాప్తంగా ఫర్టిలైజర్ యజమాన్యాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఫర్టిలైజర్ యాజమాన్యులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా ఎమ్మార్పీ రేటు కంటే ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేయరాదని ఫర్టిలైజర్ యజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ ఆదేశాలను పాటించకుండా తుంగలో తొక్కుతూ ఎం. ఆర్. పి. రేటు 266 రూపాయలు ఉంటే దానికి అదనంగా 270. 280. 300 వందల రూపాయల వరకు జిల్లా వ్యాప్తంగా కొందరు ఫర్టిలైజర్ యాజమాన్యులు ఇష్ట రాజ్యాంగ రైతుల దగ్గర నుంచి దొరికినంత దోచుకుంటూ రైతుల కడుపు కొడుతున్నారు.వివిధ మండలాలలో అగ్రికల్చర్ ఏవోలు ఏ ఈ ఓ లు ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కోరడంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి తమ తమ పొలాలలో వరి నాట్లు వేసుకున్నారు కానీ వారికి సకాలంలో యూరియా దొరకక వేసిన వరి నాట్లకు రకరకాల తెగులు వచ్చి రోగాల బారిన పడి వేసిన పంట దిగుబడి రాకపోవచ్చునేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఫర్టిలైజర్ షాపుల దగ్గర రాత్రి పగలు తేడా లేకుండా నిద్రాహారాలు మాని అక్కడే నిలిచి ఉంటున్నారు. కానీ వారికి యూరియా మాత్రం సకాలంలో అందడం లేదనిహా వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో యూరియా అందియాలని పలుమార్లు విన్నవించిన వాటికన్నిటికీ విరుద్ధంగా ఫర్టిలైజర్ యజమాన్యాలు పాటించడం లేదని అన్నారు. కొందరు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను ఓపెన్ చేసి ఇష్ట రాజ్యాంగా రైతుల కడుపు కొడుతూ దొరికినంత దోచుకుంటూ యూరియా అమ్ముకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో గ్రామాలలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రవేట్ ఫర్టిలైజర్ షాపులు ఓపెన్ చేసి ఇష్టరాజ్యంగా యూరియా అనుకుంటున్నా వారిపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

యూరియా అక్రమాలకు పాల్పడి రైతుల కడుపు కొడితే చర్యలు తప్పవు
డి ఏ ఓ. వెంకటేష్.

యూరియా అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డి ఏ ఓ వెంకటేష్ అన్నారు. ఎం ఆర్ పి రేటు కంటే అదనంగా వసూలు చేస్తే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సీ రద్దు చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ యూరియా సరఫరా చేయాలని ఆయన తెలిపారు.

# దేవరకద్రలో అక్షరాస్యత ర్యాలీ



దేవరకద్ర సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం దేవరకద్ర పట్టణంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. దేవరకద్రలోని మార్కెట్ యార్డు నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన ఈ ర్యాలీని యంపిడిఓ శ్రీనివాస్ రావు, మండల విద్యాధికారి బలరాం లు లాంఛనంగా ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులు సంపూర్ణ అక్షరాస్యత ను సాధించాలని కోరుతూ దేవరకద్ర లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ర్యాలీ దారి పొడవున విద్యార్థులు సంపూర్ణ అక్షరాస్యత పై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యం పి డి ఓ శ్రీనివాస్ రావు, యం ఈ ఓ బలరాంలు మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత ను సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. వయోజనలు అందరూ చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ యం లు నాగేంద్రమ్మ, రామలింగం, వివిధ పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవిఎమ్‌ల భద్రతలో నిర్లక్ష్యం వహించారాదు

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 08 ప్రజా జ్యోతి ఈ.వి.ఎమ్ ల భద్రతంలో నిర్లక్ష్యం వహించరాదనీకలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈ.వీ.ఎం గోడౌన్‌ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను అధికారికంగా తెరిచి గోడౌన్‌లో భద్రపరిచిన ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు.మొదటగా గోడౌన్‌లో భద్ర పరచిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు మరియు ఇతర ఎన్నికల పరికరాలను గదుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి భద్రతను నిర్ధారించేందుకు అక్కడ అమర్చిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.గోడౌన్ భద్రతా సిబ్బందిని క్రమం తప్పకుండా నియమించడం,రౌండ్-ది-క్లాక్ పహారా ఏర్పాటు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు.అలాగే ఎన్నికల సామాగ్రి రవాణా,నిల్వ,భద్రత వంటి ప్రతి అంశంపై అధికారులు పూర్తి శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గోడౌన్ చుట్టుపక్కల సీసీటీవీ పర్యవేక్షణను పెంచడం, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సకాలంలో పరికరాల మెయింటెనెన్స్ చేపట్టాలని సూచించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిజెపి నాగేంద్ర గౌడ్ బిఆర్ఎస్ వెంకటయ్య వైఎస్ఆర్పిపి హుస్సేన్ బీఎస్పీ రామకృష్ణ సిపిఐ శివ శంకర్ టిడిపి బాలకృష్ణ తదితరులుసిబ్బంది తదితరులు ఉన్నారు.

# అటవీ భూమిలో ప్రభుత్వం అసైన్మెంట్ చేసిన భూమిని గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి): అటవీ శాఖ గెజిట్, సెక్షన్ - 4 ప్రకారం వనపర్తి జిల్లాలో అటవీ భూమిలో ప్రభుత్వం ద్వారా ఏమైనా అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్ లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ తో సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ గెజిట్ ప్రాకారం అదేవిధంగా సెక్షన్ - 4 ప్రకారం గుర్తించిన అటవీ శాఖ భూమిలో ఇతరత్రా ఎలాంటి నిర్మాణాలు లేదా ఇతరులకు అప్పగించడానికి వీలు లేదని తెలిపారు. జిల్లాలోని అటవీ భూమిలో ఎక్కడైనా పొరపాటున అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని సర్వే నెంబరుతో సహా గుర్తించడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఫారెస్ట్ అధికారితో పాటు ఆర్డీఓ, ఎ.డి సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత తహసిల్దార్ తో కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటవీ భూమిలో అసైన్మెంట్ చేసి ఉంటే గుర్తించి అట్టి పూర్తి వివరాలను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి జిల్లాలో సెక్షన్ - 4 ప్రకారం ఉండాల్సిన అటవీ భూమిలో కొన్నచోట్ల తక్కువగా ఉందని, మరికొన్ని చోట్ల ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ భూమి చూపిస్తున్నారని వీటిని సరి చేసి సర్వే ప్రకారం అటవీ శాఖకు ఉండాల్సిన భూమిని గుర్తించి ఇవ్వాల్సిందిగా కోరారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎ.డి సర్వే ల్యాండ్ రికార్డ్స్ బాలకృష్ణ, ఆర్ అండ్ బి నుండి డి. ఈ, సెక్షన్ సూపరింటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం.. మహా దానం..



దేవరకద్ర సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి. మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన నాగిరెడ్డి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అని దానిలకన్నా అన్నదానం మహా గొప్పది అని అర్చకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు నాగభూషణ్ పాలక మండలి సభ్యులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎలెక్టోరల్ జాబితా

# రూపొందించేందుకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి): త్వరలో జరుగబోయే ఎంపీటీసీ/జడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని ఎలెక్టోరల్ జాబితా రూపొందించేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయినావేశం నిర్వహించారు. త్వరలో జరుగబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 6న ముసాయిదా ఎలెక్టోరల్ రోల్ ప్రకటించడం జరిగిందని, ఓటరు జాబితాను అని గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. సెప్టెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు ప్రకటించిన ఎలెక్టోరల్ రోల్ పై అభ్యంతరాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం కల్పించడం జరిగింది. రాజకీయ పార్టీలు తాము పరిశీలించిన ఓటరు జాబితాలో కానీ, నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలు, లొకేషన్లలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని సూచించారు. సెప్టెంబర్ 9న ఫిర్యాదులు పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లా లో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణకు ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 382295 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 190068 ఓటర్లు కాగా మహిళలు 192223 ఇతరులు 4 మంది ఉన్నారు. జిల్లాలో 133 మంది ఎంపీటీసీలు, 15మంది జడ్పీటీసీల ను ఎన్నుకోవడం జరుగుతుందని ఇందుకోసం 268 గ్రామ పంచాయతీలు, 2436 వార్డులు, 283 లొకేషన్లలో 657 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఏపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మొదటి విడతలో వనపర్తి నియోజకవర్గంలోని 8 మండలాలు, రెండవ విడతలో జిల్లాలోని మిగిలిన 7 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో 1370 మంది రెండు చోట్ల ఓట్లు ఉన్నవిగా గుర్తించడం జరిగిందని, అదేవిధంగా ఇప్పటివరకు 800 వరకు చనిపోయిన వారి పేర్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ లోపు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించి శుద్ధమైన ఎలెక్టోరల్ రోల్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తమకు ముందుగానే ఓటరు జాబితా ఇవ్వాలని, అదేవిధంగా సమావేశం మినిట్స్ కాపీని అందజేయాలని కోరారు. జడ్పీ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ రామ మహేశ్వర్ రెడ్డి, రాజకీయ పార్టీల నుండి బిఆర్ఎస్ నుండి గట్టు యాదవ్, బిజెపి నుండి డి నారాయణ, సిపిఐ ఎం నుండి ఎండి జబ్బార్, ఎంఐఎం నుండి ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న జాతీయ మెగాలోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

- రాజీయే ...రాజమార్గం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయమె అన్నారుగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులు

- తౌటం ఝాన్సీరాణి



**కమలాపూర్, సెప్టెంబర్-08(ప్రజాజ్యోతి) :** కమలాపూర్ మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో సోమవారం గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తదుపరి ప్రసంగించిన ఝాన్సీరాణి మాట్లాడుతూ, "రాజకీయ నాయకులు, వ్యాపారస్తులకు స్వార్థం ఉంటుంది. కానీ ఉపాధ్యాయుల స్వార్థం మాత్రం తమ విద్యార్థులు ప్రతిభావంతులై ఉన్నత శిఖరాలకు ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవడం మాత్రమే. ఈ దేశానికి రైతు, సైనికుడు ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుడు కూడా అంతే ముఖ్యుడు. సైనికున్ని తయారు చేసేది ఉపాధ్యాయుడే. ఆధునిక సాంకేతిక వ్యవసాయ విధానాల అభివృద్ధికి కూడా ఉపాధ్యాయుడే మార్గనిర్దేశం చేస్తారు. అందుకే 'జై జవాన్, జై కిసాన్' నినాదంతో పాటు 'జై ఉపాధ్యాయ' అనే నినాదం కూడా ఉండాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ అవగాహన సదస్సు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వారు జయ నర్సింగ్ కాలేజీలో నర్సులకు సోమవారం ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కాలేజీ ప్రిన్సిపాల్ ప్రియో బాల, అసోసియేట్ ప్రిన్సిపాల్ సుధారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి నర్సింగ్ విద్యార్థులకు ఫిజియోథెరపీ ప్రాధాన్యతను, ఆసుపత్రుల్లో దాని ఉపయోగాలను వివరించారు. నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకైన ఆసక్తి చూపి ప్రశ్నలు అడిగి సూచనలు స్వీకరించారు. మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, రోగుల పునరావాసం (రిహాబిలిటేషన్)లో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని, దీని ద్వారా రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు డా. అజయ్, డా. మౌనిక పాల్గొన్నారు.

## సీతారాంపురంలో రోడ్డు-వంతెన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందించిన ఆదివాసి సంఘం నేతలు



**సోమవారం, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో రోడ్లు, పూసూవాగుపై వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజిఎస్)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏటూరు నాగారం ఐటిడిఏ పి.ఓ చిత్ర మిశ్రాకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను మాట్లాడుతూ.. గతంలో సీతారాంపురం నుంచి ఆలుబాక వరకు 4-2 రోడ్డుతో పాటు పూసువాగు కల్వర్టు నిర్మాణం కొరకు రూ. 3.59 లక్షలు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన పేద ప్రజలకు రోడ్ల నిర్మాణం వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే జ్వర పీడితులు,గర్భిణులు,వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన రోగులు మండల కేంద్రానికి రావాలంటే మధ్యలో ఉన్న వాగులు దాటలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారని అన్నారు. సీతారాంపురం బావిలో ఉన్న కలుషితమైన బురదనీరు తాగడం వలన డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, అధికారులు ఆ గ్రామం వైపు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి సంఘం నాయకులు, సీతారాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని
# కాంగ్రెస్ దారు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** రైతులకు సరిపడా యూరియా దిగుమతి చేయకపోవడం ద్వారా తెలంగాణ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సోమవారం మండలంలోని ధర్నా రాస్తారోకో నిర్వహించి నా సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూయూరియా ఇస్తారా... రాజీనామా చేస్తారా అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలతో కూడలి దద్దరిల్లింది. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదని, దేశవ్యాప్తంగా ఎరువుల సరఫరా బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అయితే ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు సరిపడా ఎరువులు అందించక రైతులను కష్టాల్లోకి నెట్టివేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు అనేకసార్లు కేంద్రాన్ని కోరినా రైతుల అవసరాలకు తగ్గ యూరియా సరఫరా జరగలేదని వారు పేర్కొన్నారు. రైతు సమస్యల విషయంలో కాంగ్రెస్ ఎప్పటికీ రాజీ పడదని, రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య గౌడ్





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** నూతనంగా మండల గౌడ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మాచర్ల కుమారస్వామి గౌడ లను ఎన్నుకున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. తెలంగాణ కలో గీత కార్మిక సంఘం భీమదేవరపల్లి నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు సారా వెంకటేష్ గౌడ్, మంద రమేష్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గీతా కార్మికులు సొసైటీ అధ్యక్షులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమారస్వామిగౌడ్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణమూర్తి గౌడ్, గౌరవ సలహాదారులుగా తాళ్లపల్లి సదానందం గౌడ్, గుర్రపు రమేష్ గౌడ్, జానా సారయ్య గౌడ్, జానా రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులుగా వంగ శ్రీనివాస్ గౌడ్, వల్లాల రాజమౌళి గౌడ్, కాసగోని రవి గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా గోపగాని సమన్ గౌడ్, కాసగోని రవీందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం



బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్

**రాయపర్తి సెప్టెంబర్ 08 ప్రజాజ్యోతి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాయపర్తి మండలం లోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేసి సత్తా చాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ సూచన మేరకు రాయపర్తి మండలంలో బీజేపీ మండలం అధ్యక్షుడు నూనె అనిల్ ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివిధ గ్రామాల ఇంఛార్జి లతో చర్చించి ఎన్నికల్లో గెలుపు లక్ష్యం గా కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవి కానీ హామీలు, మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కి దాదాపుగా రెండేళ్ళ దగ్గరకు వచ్చినా కూడా ఆ హామీల అమలు లో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి సర్కారు భయపడుతోంది అని తెలిపారు. స్థానిక ఎన్నికల ఆలస్యం కావడంతో గ్రామాల్లో నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందని దీనికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే భాధ్యత వహించాల్సి ఉంటుంది అని తెలిపారు. గ్రామాల అభివృద్ధి -దేశాభివృద్ధి అని గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అధిక శాతం నిధులు కేటాయించి గ్రామాల్లో అభివృద్ధికి ఖర్చు చేస్తున్నదని తెలిపారు. ఇటీవల ప్రకటించిన జీఎస్టీ స్లాబ్స్ తగ్గింపు వల్ల పేదలు,మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అన్ని వర్గాల ప్రజల తో మమేకమై బీజేపీ అభ్యర్థుల విజయానికి కష్ట పడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కన్నెకంటి కృష్ణారెడ్డి, గడ్డం నరేందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రావన్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షుడు చిర్ర నాగరాజు,బద్రి నాయక్,గోరంట్ల ప్రభాకర్,మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గారె అశోక్,సోడియా సురేష్,బండారి దినేష్,యువమోర్చా నాయకులు జక్కుల సందీప్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శేర్ల అనిల్ కుమార్ ఎన్నిక



**వరగల్ సిటీ, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** నగరంలోని ఖిలా వరంగల్ మండల పరిధిలోని రంగశాయిపేట శివారులో గల దామెర చెరువులో చుట్టుపక్కల ప్రాంతాలనుండి ప్రతిరోజు ఉదయం సుమారు 180 మంది వరకు ఈత కొడుతుంటారు. చెరువు ఈత కొట్టే స్విమ్మర్స్ అందరూ దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ గా ఏర్పడి అధ్యక్షులుగా రంగశాయిపేటకు చెందిన సామాజికవేత్త, న్యాయవాది, లయన్ శేర్ల అనిల్ కుమార్ ని ఎన్నుకోవడం జరిగింది. సోమవారం రంగశాయిపేటలో స్విమ్మర్స్ అందరూ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి ఏకగ్రీవంగా అధ్యక్ష ఎన్నిక తీర్మానాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు అయిన శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దామెర చెరువు చుట్టుపక్కల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా నగరానికి అతి సమీపంలో ఉన్న ఈ యొక్క చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే అధిక సంఖ్యలో ప్రజలు ఈత కొట్టేందుకు వస్తారని, అదేవిధంగా ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ చెరువులోని నీరు చాలా స్వచ్ఛంగా ఉంటుంది, ఎందుకనగా చుట్టూ గుట్టల నుండి వచ్చే నీరు మాత్రమే చెరువులో చేరుతుంది. అందువలన నగరంలోని ప్రజలు అందరూ కూడా ఈ యొక్క చెరువుకి ఈతకు వచ్చి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈత రాని వారికి ఈత కూడా నేర్పించే సౌకర్యాన్ని త్వరలో తీసుకొస్తామని తెలియజేశారు. స్విమ్మర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తాడెం కుమార్, ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల రాములు, గౌరవాధ్యక్షులుగా అంకతి రాజేందర్, సహాయ కార్యదర్శి జక్కం రాందేవ్, సమ్మన్న యాదవ్, కోశాధికారిగా నాగపురి సురేందర్, సహాయకశాధికారిగా కొరె రవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేదాసి రాజేష్, మంద కిషన్, ఆర్గనైజర్స్ బద్దం భాస్కర్, సులగం అశోక్,నేరెళ్ల థామస్, జన్ను బాబు, ఈదుల సురేందర్, కార్యవర్గ సభ్యులు కాసర్ల భాస్కర్, వాసవి కాలనీ వెంకన్న, మందాడి రవీందర్, కత్తెరపెల్లి వేణు, మంద సతీష్, వెంకటయ్య, ముఖ్య సలహాదారులుగా పస్తం బిక్షపతి, శంకేసి వెంకటేశ్వర్లు, మండ వెంకన్న, గోధుమల రాజు, సంగాని జగన్, బజ్జూరి వీరేశం, అప్పాల సత్యనారాయణ లను ఎన్నుకోవడం జరిగింది.

## తాగడానికి మంచినీళ్లు లేని ఆదివాసి గ్రామం



- బురద నీళ్లుతాగి రోగాల బారిన పడుతున్న జనం
- గ్రామాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ నాయకులు
- నీటి సమస్య పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని హెచ్చరిక

**వెంకటాపురం సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సీతారాంపురం ఆదివాసి గ్రామంలో తాగడానికి మంచినీళ్లలేక పురాతన బావిలోని బురదనీళ్లు తాగి రోగాల బారిన పడుతుండడంతో సిపిఎం పార్టీ నాయకులు సోమవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..సీతారాంపురం గ్రామస్తులకు తాగడానికి మంచినీటి సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాలు అధికంగా కురవడం వల్ల బావిలో ఉన్న నీరు బురదగా మారాయని అన్నారు. కలుషితమైన నీటిని తాగడం వల్ల గ్రామస్తులు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు. గతంలో విష జ్వరాలు అధికమవడంతో ఈ గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారని అన్నారు. అధికారులు వెంటనే గ్రామంలోని మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలందరినీ సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కుమ్మరి శ్రీను,ఇర్ప శ్రీను,కృష్ణ,రంగయ్య,మల్లయ్య,నాగేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన కమిటీ అధ్యక్షుడిగా గోడిశాల శ్రీకాంత్

- దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో చేయాలి
- హిందూ ధర్మాన్ని అందరూ ఆచరించాలి

గోడిశాల శ్రీకాంత్ (చిట్టి గౌడ్)



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో దుర్గా దేవి నవరాత్రుల భక్తజన కమిటీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గోడిశాల శ్రీకాంత్ (చిట్టి గౌడ్) మాట్లాడుతూ భక్తజన కమిటీ నూతన అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆధ్యాత్మిక వేడుకలను శ్రద్ధతో దైవభక్తితో అన్ని కార్యక్రమాలను అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని హిందూ ధర్మాన్ని నా వంతుగా అందరూ ఆచరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే భక్తజన కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్యక్షులు కొమ్మిడి శ్రావణ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొజ్జ నవీన్, కోశాధికారి గోలి అఖిల్, గుడి ఇంచార్జ్ ఉదయ్, నవరాత్రి కార్యక్రమాల ఇన్చార్జిగా గోడిశాల సాయి చరణ్ గౌడ్ నియమితులయ్యారు అందరు కూడా దైవ కార్యక్రమాలను నవరాత్రి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి దర్శనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవడానికి సంపూర్ణంగా దైవ అనుగ్రహంతో కృషి చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తజన కమిటీ అధ్యక్షులు గోడిశాల శ్రీకాంత్, కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, బొజ్జ నవీన్, గోలి అఖిల్, ఉదయ్, గోడిశాల సాయి చరణ్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** తోటి మిత్రుని కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు. అక్కంపేట హై స్కూల్ లో పదవ తరగతి 1999 - 2000 సంవత్సరం బ్యాచ్ మిత్రుడు అదే గ్రామానికి చెందిన బొడ్డు శ్రీనివాస్ కుమారుడు అనారోగ్యంతో మరణించినాడు. అధ్యక్షుడు గుర్రం వేణు మరియు మిత్ర బృందం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. వీరి గురువు అయినటువంటి బేతి రమేష్ వెంట ఉన్నారు. అలాగే చౌళ్లపల్లి గ్రామానికి చెందిన పూజారి తిరుమలేష్ గారి నాన్న అనారోగ్యంతో మరణించగా మిత్రబృందం తిరుమలేష్ ఇంటికి వెళ్లి పరమాశించి ఆర్థిక సాయం అందచేశారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా "చల్లా" జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలో "చల్లా" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ అధ్యక్షతన మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామెరలో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు



**దామెర, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) :** దామెర మండల కేంద్రంలో చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి పాల్గొన్నారు. బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. చల్లా ధర్మారెడ్డి పుట్టిన రోజు ను స్ఫూర్తిగా తీసుకుని అందరూ సమన్వయంగా పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరం కలిసి పనిచేద్దాం.. కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకొద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతే సమాజ అభివృద్ధికి పునాది..

- ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు



**నర్మెట్ట, సెప్టెంబర్-08(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా బొమ్మకూర్ గ్రామంలో అక్షరాస్యత అవగాహన ర్యాలీని ప్రధానోపాధ్యాయులు శ్రీ మెరుగు రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల్లో అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు మాట్లాడుతూ, "అక్షరాస్యతే సమాజ అభివృద్ధికి పునాది. ప్రతి ఇంటికి చదువు చేరేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ర్యాలీ ముగింపు సందర్భంగా పిల్లలు తెలుగు నినాదాలతో అక్షరాస్యత ప్రాధాన్యతను ప్రతీ ఇంటికి చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుజాత ఉపాధ్యాయులు రాజ్ కిరణ్ కృష్ణవేణి రోజా,%ఝాన్సీ% నాగమణి, పరశురాములు మంగ్య ఎల్లమ్మ వేట సరిత మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు మొండి చెయ్యి.. ఎన్నికల హామీలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

- మహాలక్ష్మి కింద నెలకు రూ.2,500 ఊసేది?
- పత్తాలేని ఇందిరమ్మ కానుక తులం బంగారం
- కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ సూటీలు ఎక్కడ?
- పింఛన్లు పెంచేదెప్పుడు?
- అమలు కోసం ఎదురు చూస్తున్న మహిళా లోకం
- బతుకమ్మ చీరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మహిళలోకం నిరసన



తుంగతుర్తి, సెప్టెంబర్ 8,(ప్రజా జ్యోతి):

అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం.. అంటూ అర చేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామీలకు ఎగనామం పెట్టిందనీ బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ అన్నారు. సోమారతో మూతి నియోజకవర్గ కేంద్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ తీసి తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళలకు ఇచ్చిన దాదాపు అన్ని హామీలను తుంగలో తొకిందన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహాలక్ష్మి కింద నెలకు రూ.2,500, కాలేజీ విద్యార్థినులకు సూటీలు, ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛను పెంపు వంటి హామీలేవీ అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదనీ మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. ఆడపిల్లల పెండ్లి సమయంలో పేద తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచేందుకు ఠంచనుగా ఖాతాల్లో రూ. 1,00,116 జమ చేసిందనీ గుర్తు చేశారు. అయితే తమకు అధికారం ఇస్తే అందుకు అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ గొప్పలకు పోయిందనీ,పెండ్లికి ముందే లగ్నపత్రిక చూపించి దరఖాస్తు చేసుకుంటే కల్యాణలక్ష్మి నగదు సాయం తోపాటు ఇందిరమ్మ కానుక కింద తులం బంగారం ఇస్తామని ప్రగల్బాలు పలికిందనీ కానీ తులం బంగారం ఊసే లేదనీ ఎద్దేవా చేశారు. దసరా కానుకగా బతుకమ్మ చీరలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటి వరకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే మహిళ లోకానికి క్షమాపణ చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మహిళలు తాటికొండ సోమలక్ష్మి, పులుసు ఇందిరమ్మ, పోలెపాక ఉపేంద్ర, గుగులోతు కాంతమ్మ, బొంకూరి విమల,రేగటి మంజుల,ఆకారపు మంజుల తో పాటు జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిటిసి నరేష్ నాయక్,మండల నాయకులు తునికి సాయిలు, వీరోజీ నాయక్,పుణ్య నాయక్,కడారి దాసు, గుడిపాటి వీరయ్య,గుండగాని దుర్గయ్య, గడ్డం సోమేశ్, ,రాములు నాయక్. గుండగాని దుర్గయ్య. గునిగంటి యాదగిరి,తో పాటు వివిధ గ్రామాల మహిళలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు ప్రజా పాలనతోనే సాధ్యం

**చింతకుంట్ల వెంకన్న: వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**



తుంగతుర్తి, సెప్టెంబర్ 8,(ప్రజా జ్యోతి):

ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. సన్న బియ్యం,200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ రైతు భరోసా లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ మాటల సర్కారు కాదని, చేతల సర్కార్ అని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెర వేరుస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయనుందని తెలిపారు. గత ప్రభుత్వం నాసిరకం చీరలు పంపిణీ చేస్తే మహిళలు అట్టి చీరలను పొలాల దగ్గర చుట్టూ కంచె మాదిరిగా కట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ఆడపడుచులకు ఒక్కో చీరకు సుమారు 800 రూపాయల ఖర్చు పెడుతూ ప్రతి ఆడబిడ్డ కు రెండు చీరలను దసరా కానుకగా ఇవ్వనుందని తెలిపారు. అదేవిధంగా మహిళలను మహిళ మహారాణులుగా చేయడమే లక్ష్యంగా డ్వాక్రా సంఘాల ద్వారా లక్షల రూపాయలను బ్యాంకు రుణాలుగా అందిస్తుందని తెలిపారు. ఇంత చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై ప్రతిపక్షాలు అర్థరహితమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అట్టి పార్టీలకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 08,( ప్రజాజ్యోతి ):

పన్ను సంస్కరణలో భాగంగా జీఎస్టీ తగ్గించినందుకు భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నరేంద్ర మోడీ చిత్రపటానికి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శిలు కొంగరి వెంకటరమణ,



మూలరాజరెడ్డి ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది కేవలం పన్ను సంస్కరణ కాదని, భారతదేశ ఆర్థిక వ్యవస్థను పునః నిర్మించిన ఒక గొప్ప చర్యఅన్నారు. సబ్బండ వర్గాల వారు 140 కోట్ల దేశ ప్రజలందరికీ ఉపశమనం కలిగించిన చర్యఅని అన్నారు. ఈ జీఎస్టీ సంస్కరణ వల్ల 2047 నాటికిప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగడానికి నిరంతరం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులుబంటు సైదులు రేపాల పురుషోత్తం రెడ్డి, ఎడ్లరమేష్,సజ్జల నాగిరెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వరరావు, చిల్లంచర్ల అభి, నక్క రవి, మంద శివ, బొట్టు సోములు, దాసరాజు శివ, ఉబ్బపల్లి నంద,మహిళా మోర్చా నాయకురాలు ఎడ్ల శృతి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యాలయ తెరస్పాండెంట్ కు ఘనంగా సన్మానం

**స్కూల్ కరస్పాండెంట్ ను సన్మానిస్తున్న జనని సేవా సభ్యులు**

ఆలేరు, సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి):

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జనని స్వచ్ఛంద సేవా సంస్థ ( జె ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ప్రగతి విద్యామందిర్ స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ కాయితీ ప్రభాకర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. గత 28 సంవత్సరాలుగా నిరంతర శ్రామికుడిగా, నిక్కచ్చిత పట్టుదలతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించినందుకు కృతజ్ఞతగా ఈ సన్మానం నిర్వహించినట్లు



తెలిపారు సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల జీవితాలకు బంగారుబాట వేసిన విద్యా కుసుమం ప్రభాకర్ రెడ్డి సార్ గారు నిజమైన విద్యా కోవిదుడు అని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మైదం భాస్కర్, కన్వీనర్ కమలాకర్, కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్, సభ్యులు జూకంటి సంపత్, జూకంటి కృష్ణ, జూకంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

**క్రీడలను ప్రారంభిస్తున్న మండల విద్యాధికారిని**

ఆలేరు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):

69వ పాఠశాలల ఆలేరు మండల స్థాయి క్రీడోత్సవాలను సోమవారం ఆలేరు పట్టణంలోని జె ఎం జె పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ ప్రారంభిస్తూ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకొని మండలానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జె ఎం జె ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆగ్నెస్, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్,



మాదాని జోసెఫ్, రీటా, వసంతకుమార్, ఆర్.కవిత, గడసంతల భాస్కర్, విజయలక్ష్మి, వరలక్ష్మి, సందీప్, కవిత, సుహాసిని, శ్రీలత, శివకుమార్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు తండాకు తారు రోడ్డున నిర్మించాలి

- అంగన్వాడీ కేంద్రం, తాగునీరు ఏర్పాటు చేయాలి
- 5 కిలోమీటర్లు నరకయాతన పడుతున్న విద్యార్థులు
- తాసిల్దార్ కార్యాలయం వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ధర్నా

సెప్టెంబర్ 08, (ప్రజాజ్యోతి) :

సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రం నుంచి మేళ్లచెరువు తండా వరకు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకుముందు తండా నుంచి బాధితులు విద్యార్థులు పాదయాత్రగా వచ్చారు. స్వాతంత్రం వచ్చి ఎన్నో ఏళు గడిచిన నేటికీ అనేక మారుమూల గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడం పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనమని సిపిఐ నేతలు విమర్శించారు. ఐదు కిలోమీటర్ల దూరం రోడ్ అంతా గుంతల



మయంగా మారిందన్నారు. కనీసం నడవడానికి వీలులేని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. విద్యార్థులు ప్రతినిత్యం పాఠశాలకు వెళ్లాలంటే ఆటో కూడా రాలేని పరిస్థితి ఉ ందన్నారు. గిరిజన తండాలో అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, తాగునీటికి కృష్ణ పైపులైను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేసి వ్యవసాయదారులకు గిరిజనులకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, గ్రామ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

**మండల తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు**

ఆలేరు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):

రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

రైతులకు యూరియా ఎరువులు సరఫరా చేయాలని, అకాల వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన పంటలకు తగిన నష్టపరిహారం అందించాలని, రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఐ డిమాండ్



చేసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరిపడా యూరియా ఇవ్వలేకపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడంలో విఫలమవుతోంది. అకాల వర్షాలు, తుఫానుతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. రైతులకు పత్తి క్వింటాలుకు పది వేలు, ప్రతి ఎకరానికి ముప్పై వేలు నష్టపరిహారం చెల్లించాలి అని అన్నారు.రైతు సంఘం మండల కార్యదర్శి తెడ్డు ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, తగిన సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ధారావోదయ, పోతు ప్రవీణ్, సీత నర్సయ్య, సీత చంద్రయ్య, మాటూరు జానమ్మ, దానయ్య, పల్లె వెంకటయ్య, యాకూబ్, వీరయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. తరువాత సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు మెమొరాండం సమర్పించారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్

**కార్యక్రమంలో మాట్లాడుతున్న బోలాగాని జయరాములు**

ఆలేర్, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆలేర్ పట్టణంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌లో సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘం మండల పదవ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి, అయినప్పటికీ జీవనోపాధి కోసం కార్మికులు దీనిని కొనసాగిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తాయి. కానీ తరువాత వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి అని విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ మేనిఫెస్టోలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం, ప్రతి గీత కార్మికుడికి నాలుగు వేలు, వృద్ధాప్య పెన్షన్, ఉచిత మోటార్ సైకిల్, రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలనీ, ప్రమాదంలో మరణించిన కార్మికుల ఎక్స్ గ్రేషియాను పది లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రమాదాల్లో మృతి చెందిన



710 మంది గీత కార్మికుల పెండింగ్‌లో ఉన్న రూ పన్నెండు కోట్ల ఎక్స్ గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలోని వైన్సాపుల్లో ఇరవై ఐదు శాతం షాపులను గీత కార్మిక సొసైటీలకు కేటాయించాలని జయరాములు గారు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, రాష్ట్ర నాయకులు దూపటి వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, జిల్లా నాయకులు సూదగాని సత్యరాజయ్య, కొరకొప్పుల కిష్టయ్య, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, కార్యదర్శి మిట్ట శంకరయ్య, నల్లమాస తులసయ్య, మొరిగాడి రమేష్, బండి రాములు, లోడి చిన్న మల్లయ్య, దొంకేన మహేశ్వర్, మాటూరి కృష్ణమూర్తి, గడ్డమీ సత్తయ్య, దంతూరు వెంకటేష్, దూడల శ్రీనివాస్, కొంచెం కృష్ణమూర్తి, దూసరి ఆంజనేయులు, దూసరి మురళీధర్, పల్లె రాజాలు, గణగాని మల్లేశం, బండి నరేందర్, దూపటి లింగమయ్య, సూదగాని సురేష్, తండా మధు, తండా యాదగిరి, బండి పొందరి, నామాల కృష్ణమూర్తి, దూసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా అనసూర్యమ్మ సేవలు మరువలేనివి

**బత్తినేనిహనుమంతరావు**

కోదాడ టౌన్, సెప్టెంబర్ 8 ( ప్రజా జ్యోతి):

కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండా అనసూర్యమ్మ ,కమ్యూనిస్టు పార్టీ కి చేసిన సేవలు మరువలేనివని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ లు అన్నారు, అనసూయమ్మ నివాస గృహములో సోమవారం సమస్మరణ సభ నిర్వహించారు ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ అనసూయమ్మ కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆమె మరణం తమ్మర గ్రామ శాఖకు తీరని లోటన్ని నాయకులు గుర్తు చేశారు గ్రామములో వారి కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేసే కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు అనసూయమ్మ కూడా తుది శ్వాస వరకు పార్టీ ఆశయాలు కట్టుబడి జీవించారని గుర్తు చేశా రు ఈ కార్యక్రమంలో సిపిఐ తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ విశ్రాంతి ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు సిపిఐ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ, తమ్మర గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్లు బంకా కరుణ, కొండా వెంకటరమణ, సయ్యద్ నాగుల మీరా, నిడిగొండ రామకృష్ణ, కుమారులు కొండా వెంకటేశ్వర్లు, యశోద, కొండా జాలయ్య, కొండా కోటేశ్వరరావు వెంకటరమణ, చిన్నం రవితేజ , తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరు మేనేజర్‌కి ఘనంగా వీడ్కోలు

**బ్యాంకు పాత, కొత్త మేనేజర్లను సన్మానిస్తున్న బత్తుల నరేందర్**

ఆలేరు, సెప్టెంబర్ 8(ప్రజా జ్యోతి):

తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరు శాఖ మేనేజర్ చెరుకూరి రామకృష్ణ బదిలీ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సోమవారం బ్యాంకు మేనేజర్ కార్యాలయంలో ఆయనను కలిసిన మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి రామకృష్ణను సత్కరించి సన్మానించారు.

ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మేనేజర్ రామకృష్ణ ఖాతాదారులకు, పాల సంఘాల చైర్మన్‌లకు అన్ని విధాలా సహకరించారని, బ్యాంకు సేవల విషయంలో ఎల్లప్పుడూ ముందుండి, అందరి మన్ననలు పొందారు అని ప్రశంసించారు. ఆలేరు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన నితీష్ రెడ్డి గారికి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మంతపురి పాల సంఘం చైర్మన్ పసుల సతీష్ రెడ్డి, బాహుపేట కాలనీ చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ఆర్టీసీ వారితో రివ్యూ తీసుకున్న
## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని పలు గ్రామాలకు బస్సులు సక్రమంగా నడిపించాలని. రూరల్ లో కులాస్పూర్. హుస్సేన్ నగర్. కొలిప్యాక. రాంపూర్. నల్లవెల్లి. రేకులపల్లి. పలు వెనుకబడిన గ్రామాలకు బస్సును సకాలంలో నడిపించాలని స్కూల్ పిల్లలకు రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు సక్రమంగా బస్సు నడిపించాలని. ఆర్టీసీ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు

## కామర్స్ డీన్‌గా ప్రొఫెసర్ ఎం యాదగిరి



**సిరికొండ: సెప్టెంబర్, 8 (ప్రజా జ్యోతి).** తెలంగాణ విశ్వవిద్యాలయంలో సీనియర్ ప్రొఫెసర్ ఎం యాదగిరిని కామర్స్ విభాగం డీన్ గా నియమిస్తూ వైస్- ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. కామర్స్ విభాగంలో మూడు దశాబ్దాల బోధన మరియు పరిశోధన అనుభవం కలిగిన సీనియర్ ఆచార్యులు, ఆచార్య యాదగిరి తెలంగాణ విశ్వవిద్యాలయంలో అనేక అడ్మినిస్ట్రేటివ్ అకాడమిక్ పదవులు సమర్థవంతంగా నిర్వహించినారు. ప్రస్తుతం ప్రొఫెసర్ ఎం యాదగిరి తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా కొనసాగుతున్నారు.

### ప్రజావాణి ఫిర్యాదుల
## పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి
– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 8. (ప్రజాజ్యోతి)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 అర్జీలు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నీట మునిగి రైతు మృతి



**నిజాంసాగర్ సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి** నీట మునిగి ఓ రైతు మృతి చెందిన ఘటన నిజాంసాగర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బంజేపల్లికి చెందిన పసుల రాజు (35) ఆదివారం సాయంత్రం కళ్యాణి ప్రాజెక్టు వద్ద గల బోరు మోటర్ నడపకపోవడంతో బైకును, బట్టలు గడ్డకు పెట్టి వాగులోకి దిగి నీటిలో గల్లంతయ్యాడు. దీంతో ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సోమవారం వరకు ముమ్మరంగా గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# అమీర్‌నగర్‌లో క్రీడలు ప్రారంభం







**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 8,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం అమీర్ నగర్ గ్రామంలో మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉలసానికి ఎంతో దోహద పడ్తాయన్నారు. ఈ కార్యక్రమానికి కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలపు నరసయ్య, వైస్ చైర్మన్ సంకెట బుచ్చన్న, కోన సముందర్ పిఏసిఎస్ చైర్మన్ సామ బాపురెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, జిల్లా క్రీడాధికారి డి. వై. ఎస్. ఓ. పవన్ కుమార్, ఎంఈఓ ఆంధ్రయ్య, వాలీబాల్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, టోర్నమెంట్ ఆర్గనైజియింగ్ కమిటీ, గ్రామ అభివృద్ధికమిటీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అన్ని పాఠశాల హెడ్మాస్టర్లు పీడీలు పీ ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

### సీజన్ వ్యాధులపై
## అవగాహన కల్పించిన వైద్యులు శంకర్





**అంగల్వాయి మండల (ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 8** ఇందల్వాయి పరిధిలో. గల గన్నారం గ్రామంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 60 సంవత్సరలపై బడిన వారు మరి డయాబెటిక్ చే భాదపడుతున్న వారు, పొగ త్రాగే వారు మద్యం సేవించే అలవాటు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధిగ్రస్తులు యొక్క కుటుంబ సభ్యులు ఇంటింటికి వెళ్లి వారంకి మించి దగ్గు లేదా జ్వరం తో బాధపడుతున్న వారి యొక్క నిర్వహించడం జరిగింది. నిర్వహించడం జరిగింది వారికి ఎక్రే నిర్వహించడం జరిగింది. 250 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి అందులో 160 మందికి ఎక్రే తీయడం జరిగింది. 40 మంది రోగులకు తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వై.శంకర్ మాట్లాడుతూ ప్రజలందరికీ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది గ్రామంలో ఎవరైనా వారానికి మించి దగ్గు జ్వరముతో బాధపడుతున్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇందల్వాయినకు వచ్చి కేంద్రం ఇందల్వాయికి వచ్చి తెమడ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ గన్నారం స్రవంతి గౌరారం కీర్తన మిట్టపల్లి సుచరిత, టీవీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ పద్మ హెల్త్ విజిటర్ సోమశేఖర్ డిఇఓ నిరీష ల్యాబ్ టెక్నీషియన్ సాయికిరణ్,మీనా, ఆరోగ్య కార్యకర్త శైలజ ,స్వప్న, సకినా, గంగలక్ష్మి, సుష్మ డి.ఈ.ఓ ఆనంద్ పాల్గొన్నారు.

## కొండూర్ వరద బాధితులకు అండగా సత్యశోధక్



**సిరికొండ: సెప్టెంబర్, 8 (ప్రజా జ్యోతి)** కొండూరు వరద బాధితులకు సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల యాజమాన్యం అండగా నిలిచారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొండూరు గ్రామంలో తీవ్ర నష్టం జరిగిన 150 కుటుంబాలకు సత్యశోధ పాఠశాల తరఫున ఇంటింటికి వెళ్లి కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. నర్సయ్య మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలతో ఉప్పెనల ప్రవహించిన వరద ఉధృతికి ఇండ్లు కోల్పోయి నిరాశ్రాయు లు కావడం బాధాకరం ఇంట్లో వస్తువులకు తీవ్ర నష్టం జరగడం చాలా బాధాకరమని, వారికి మానవత హృదయంతో దాతలు ఎంత సహాయం చేసినా తక్కువేనని ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ ఎంపీటీసీ పావని వెంకటేష్, కారోబర్ సంతోష్, గ్రామస్తులు సురేందర్, నవీన్, నరేష్, జనార్ధన్, ప్రవీణ్, మహేష్, ఆఫీస్, అరవింద్, సంతోష్, మనోజ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీకి కొత్త అధ్యక్షుడు సాయిలు



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడిగా పసుపుల పెద్ద సాయిలు నియమితులయ్యారు. బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ ప్రాథమిక మత్స్యకార సహకార సంఘానికి చెందిన ఆయన ఇప్పటి వరకు జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. జిల్లా అధ్యక్ష పదవి, లింగంపేట్ మండలంలోని మోతె ప్రాథమిక మత్స్యకార సహకార సంఘానికి చెందిన సత్యనారాయణ అనర్హత కారణంగా ఖాళీ కావడంతో ఈ నియామకం చేపట్టారు. తెలంగాణ కోఆపరేటివ్ చట్టం 1964లోని సెక్షన్ 32-%దీ% ప్రకారం వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న పసుపుల పెద్ద సాయిలును తాత్కాలిక అధ్యక్షుడిగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్త ఎన్నికలు జరిగే వరకు లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు పసుపుల పెద్ద సాయిలు జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు అని తెలిపారు.

## కుక్కతోక వంకర అన్నట్టే.. నిత్యం దొంగతనాలే
– తలమడ్ల గ్రామ దొంగను గ్రామస్తులే పట్టుకుని పోలీసులకు అప్పగింత







**రాజంపేట సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** తలమడ్ల గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా దొంగతనాలతోనే జీవనం సాగిస్తున్నాడు. ఎన్ని సార్లు పట్టుబడి జైలు శిక్ష అనుభవించినా కూడా అతని నైజం మారకపోవడంతో గ్రామస్తులు విసిగిపోయారు. ఈ క్రమంలో శనివారం రాత్రి గ్రామస్థుడు సావుసాని మహేందర్ రెడ్డి వాటర్ మోటర్ దొంగతనానికి గురైంది. అనుమానంతో నరేష్ ను నిలదీయగా నేరాన్ని ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో నరేష్ ఇంటి ముందు ఒక మోటార్ సైకిల్ కనిపించడంతో అది ఎవరిదని ప్రశ్నించగా, తన స్నేహితుడిదని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ బైక్ నంబర్ చెక్ చేయగా వేములవాడ గ్రామస్థుడిదని తేలింది. ఆ వ్యక్తి ఇప్పటికే వాహనం పోయిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. విషయం తెలిసిన గ్రామస్తులు నరేష్ ను గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కట్టి చితకబాదారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో నరేష్ ను గ్రామం నుంచి బహిష్కరించాలని గ్రామస్తుల మధ్య చర్చలు సాగుతున్నాయి.

## డీజిల్ ట్యాంక్‌లో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు



**ఇందల్వాయి మండలం ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్. 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని. ఎన్ హెచ్ 44 హైవేపై ప్రతిరోజు నిత్యం వాహనాలు ఎన్నో వెళ్తుంటాయి వస్తుంటాయి ఈరోజు ఉదయం,8,30, ప్రాంతంలో టోల్ ప్లాజా వద్ద సేఫ్ ఎక్స్ప్రెస్ కంటైనర్ వెహికల్ నెంబర్, హెచ్ఆర్, 74, సి,5118, పార్సల్ వెహికల్ విజయవాడ నుండి ఢిల్లీ వెళ్తున్న కంటైనర్. లో డీజిల్ అయిపోయిందని. అదనంగా ఉన్న ట్యాంక్ నుండి రిఫిల్ చేయడానికి వెళ్లిన సమయంలో. ఈ సంఘటన చోటుచేసుకుంది. ఒకేసారిగా మంటలు.చెల్లరేగాయి. గమనించిన టోల్ ప్లాజా సిబ్బంది. రావడంతో తక్షణమే పక్కన ఉన్న ఫైర్ సిబ్బంది . వచ్చి మంటలను ఆర్పి పెద్ద మొత్తంలో నష్టం జరగకుండా చూశారు. ఫైర్ స్టేషన్ అందుబాటులో ఉండడంతో ఎలాంటి ప్రాణనాష్టం జరగలేదని. స్థానికులు చెప్తున్నారు. ఇలాంటి జరగకుండా డ్రైవరు నిర్లక్ష్యం వహించరాదని ఫైర్ ఎస్సై అన్నారు ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది టోల్ ప్లాజా సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల పొట్ట గడిచేదెలా



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 8** బిబిపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గత మూడు నెలలుగా తమ జీతం రాలేదని మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీబీపేట మండల గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు ముచ్చనపల్లి రాజయ్య మాట్లాడుతూ తమకు గత మూడు నెలలుగా జీతం రాలేదని మేము ఎలా బతికేదని మా అవసరాలు ఎలా తీరాలని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని మాకు వచ్చే మూడు నెలల జీతం ను ఒకేసారి ఇప్పించాలని వారు కోరారు. ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ను వివరణ కోరగా ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రావడం లేదు కాబట్టి పన్నుల రూపంలో వసూలు చేసి వారికి జీతాలు అతి తొందరలోనే ఇస్తామని తెలిపారు.

## అబ్దుల్ రజాక్‌కి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్08.** జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యా పురస్కారం 2025 ని హిందీ భాష ఉపాధ్యాయులు అబ్దుల్ రజాక్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా విద్యాధికారి రాజు చేతుల మీదుగా అందుకున్నారు. అబ్దుల్ రజాక్ కి ప్రశంసా పత్రం, జ్ఞాపికను కలెక్టర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యు పి పి - టీ జీ జిల్లా అధ్యక్షులు నార్ల అరుణ్ కుమార్, పండిత పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. రజాక్ గ్రామస్థాయిలో చేసిన విద్యా సేవలకు, కృషికి గాను ఆయనకు ఈ పురస్కారం వరించింది.

# మిలాద్ ఉన్ నబీ భారీ ర్యాలీ





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 08.** బాన్సువాడ పట్టణంలో ముస్లింలు సోమవారం మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని వైభవంగా జరుపుకున్నారు. ఇస్లాం మత స్థాపకుడైన మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పర్వదినాన్ని ముస్లింలు ఏటా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా మసీదుల్లో మహ్మద్ ప్రవకర్త, ఆయన చేసిన త్యాగాలు, సేవలను ఇమామ్‌లు ముస్లింలకు వివరించారు. మహ్మద్ ప్రవక్త బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఆయన బోధనలను ఈ పర్వదినాన ముస్లింలు ఆచరించారు. బాన్సువాడ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ, సంగమేశ్వర్ కాలోని, ఇస్లాంపురా, తాడుకోల్ ,వీధితో పాటు పలు ప్రాంతాల్లో వున్న ముస్లింలు ఈ పండగను ఎంతో వైభవంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మజీద్ల నుంచి ప్రారంభమైంది. నడుస్తూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ఆసాంతం మహ్మద్ ప్రవక్తపై రచించిన గీతాలను ఆలపిస్తూ ముస్లింలు ముందుకు సాగారు. మజీద్ల నుంచి ప్రారంభమైన ర్యాలీ తాడ్కోల్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, ఇందిరా గాంధీ చౌరస్తా, మీదుగా నెక్ బిబి దర్గాకు చేరుకుంది. అనంతరం అక్కడ అంతా సమావేశమై పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాటు చేశారు.

## స్పీడ్ లేజర్ గన్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పి
– ప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు
– నిబంధనలు ఉల్లంఘించిన వారికి స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా చాలనాలు జారీ



**సదాశివనగర్ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి అయ్యప్ప ఆలయ సమీపంలో జిల్లా కలెక్టర్ అశిస్ సంగ్వాన్, ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఏ ఎస్పీ చైతన్య రెడ్డి సోమవారం స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం మూడు లేజర్ స్పీడ్ గన్స్ వాహనదారుల వేగాన్ని నియంత్రించడం కొరకు పనిచేస్తున్నావని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాన్ని మీ కుటుంబ సభ్యుల ప్రాణాలు కాపాడుకోండని జిల్లా పోలీసు శాఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత చర్యల విజయాన్ని సూచిస్తూ ప్రజల ప్రాణ రక్షణలో గొప్ప ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదా నివారణకు తగ్గుదలకు ప్రధాన కారణాలు ప్రతిరోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ లు, హెల్మెట్ లైసెన్స్ లేని వాహనదారులపై పరిణ చర్యలు, అతివేగంగా ప్రయాణించే వాహనదారులపై వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024 ఆగస్టు వరకు జిల్లాలో మొత్తం 188 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 2025 ఆగస్టు వరకు వాటిని 145కి తగ్గించగలిగాం. దీని ద్వారా మొత్తం 22.9% తగ్గుదల నమోదైంది. అదేవిధంగా మరణాలు 197 నుండి 153కి తగ్గి 22.3% తగ్గుదల ఉన్నది. అలాగే గాయపడ్డ కేసులు కూడా 181 నుండి 173కి తగ్గగా, గాయపడిన వ్యక్తులు 355 నుండి 298కి తగ్గడం ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఇది జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతా చర్యల విజయాన్ని సూచిస్తూ, ప్రజల ప్రాణ రక్షణలో ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు ప్రధాన కారణాలు ౧ ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు, హెల్మెట్ %ఢ% లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు, అతివేగంగా ప్రయాణించే వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సంతోష్ కుమార్, ఎస్సై పుష్పరాజ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

- ఎస్సీ వర్గీకరణ జీవో 99ని రద్దుచేయాలి
- జీవో రద్దు చేసేంతవరకు మాలలు ఉద్యమంచేయాలి
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు




**దుబ్బాక,అక్బరుపేట్/భూంపల్లి 08,( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీవో 99 ను రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ముందు ధర్నా చేపట్టలని పిలుపునియ్యగా పోలీసులు మాలలను ముందస్తు అరెస్టు చేసి భూంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం సిగ్గుచేటని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. సోమవారం రోజున మాల మహానాడు మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వగా, తెల్లవారుజామునుండే పోలీసులు మాల నాయకులను అక్రమ అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని లేకుంటే దాని వలన ఎస్సీ మాల ఉద్యోగులకు మరియు విద్యార్థులకు ప్రభుత్వ రంగం లో పనిచేసే అందరికీ 16వ సంఖ్యను 22 కు పెంచేసరికి మాల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా మాలా మాదిగలం అన్నదమ్ముల కలిసి ఉన్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణ రద్దు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎన్నిసార్లు అయినా సరే అక్రమ అరెస్టులు చేసిన వర్గీకరణ రద్దయేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాల మహానాడు నాయకులు ర్యాకం దాస్ ,పర్స స్వామి ,మండల నర్సింలు ,పర్స జయంత్ ,పర్స ప్రవీణ్ కుమార్ ,పర్స సురేష్ , బక్కి నవీన్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి

- ఏబిసిడి వర్గీకరణను రద్దుచేయాలి - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జీవో 99 పత్రాలు దగ్ధం
- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు - మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కాల్వ నరేష్





**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ,జీవో 99 ని రద్దుచేసి మాలలకు న్యాయం చేయాలని దుబ్బాక నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు కాల్వ నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను ముట్టడించారు. అనంతరం జీవో 99 కాపీలను దగ్ధం చేసి , కార్యాలయ సిబ్బందికి జీవో 99 కాపీని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో 99 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఏ బి సి డి వర్గీకరణ ద్వారా మాలలు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీలో మాట్లాడాలన్నారు. జీవో నెంబర్ 99 రద్దు గురించి ప్రభుత్వం తెలియజేయాలని ఈరోజు ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు మాలా మాదిగలం అన్నదమ్ముల్లా కలిసి ఉన్నామని , కేవలం కొంతమంది కుట్ర పన్ని మాలలను విడదీయాలని చూస్తుండడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జీవో నెంబర్ 99 ను రద్దుచేసి మాలలకు చేయాలని వారన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**- మాల మహానాడు నాయకుల అరెస్ట్**

మాల మహానాడు రాష్ట్ర పిలుపుమేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తుండగా దుబ్బాక పోలీసులు మాల మహానాడు కార్యకర్తలు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం, సెక్రటరీ ఆస శేఖర్ , బావాజీ శ్రీనివాస్ ,అస రాజేష్ , ఆస ప్రభాకర్ ,శేఖర్ రావు , బావాజీ రాజేష్ , బైండ్ల నారాయణ మాల సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

- సిద్ధిపేటలో ఒక్క ఉద్యోగి - ఒక్కో మొక్క కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ కే హైమావతి



**సిద్ధిపేట, సెప్టెంబర్ 8,(ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి సూచించారు. ఈనెల 9వ తేదీన ఉదయం 9:30 గంటలకు జరగనున్న ఒక్క ఉద్యోగి %-% ఒక్కో మొక్క కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని తల్లి పేరుతో ఒక్కో మొక్క నాటాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాల భద్రత కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. "ఏక్ పేడ్ మాకే నామ్" స్ఫూర్తితో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల సహకారంతో ఈ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని శాఖల ఉద్యోగులు కలెక్టరేట్ ఆవరణలో, మరికొంతమంది ఉద్యోగులు ఆక్సిజన్ పార్కులో మొక్కలు నాటనున్నారు. అదే విధంగా జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ఆవాసాల్లో స్థానిక ఉద్యోగులు మొక్కలు నాటనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ అమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మొక్కలే రేపటి వృక్షాలు

- సిద్ధిపేట కమిషనరేట్‌లో వన మహోత్సవం - భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి
- 600 మొక్కలు నాటిన అధికారులు - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ



**సిద్దిపేట, సెప్టెంబర్ 8 , (ప్రజాజ్యోతి):** పరిశుభ్రత, పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం మొక్కలు అత్యంత ముఖ్యమని నేటి మొక్కలే రేపటి వృక్షాలు అని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట కమిషనరేట్ పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి 600 మొక్కలు నాటడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించి, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కమిషనర్ ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేయాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, మొగిలి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, రాజేష్, కార్యాలయ సూపరింటెంట్లు మమ్మద్ ఫయాజుద్దీన్, వెంకటేశ్వరరావు, నిమ్మల అలీషా తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి

# జహంగీర్ గౌడ్ ఆర్థిక సహాయం



**కొమరవెల్లి సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన వర్గంటి ఎల్లమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది ఇబ్బందులు ఎదుర్కొంటున్న మృతురాలి కుటుంబాన్ని గుర్తించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బుడిగే జహంగీర్ గౌడ్ సోమవారం మృతురాలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తనవంతు తక్షణ ఆర్థిక సహాయంగా కుటుంబానికి 5,000 రూ. నగదు అందజేసి తోడ్పాటును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు రెండు కళ్ళు

- సిద్ధిపేట జిల్లా డీఈఓ శ్రీనివాస్ రెడ్డి - సిద్ధిపేట జిల్లా డీఈఓకు అభినందనలు



**సిద్ధిపేట, సెప్టెంబర్ 8, (ప్రజాజ్యోతి) :**ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు రెండు కళ్ల వంటివని , విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించడం, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యతని సిద్ధిపేట జిల్లా డీఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ డీఈఓగా గుర్తింపు పొందిన సిద్ధిపేట జిల్లా విద్యా అధికారి ని తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, కోశాధికారి సంపత్ తో పాటు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మిద్దె రమేష్, ఉపాధ్యక్షులు కొనయ్యగారి సంతోష్ కుమార్, లింగం, హనుమంత రెడ్డి, సంతోష్, ఉదయాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్‌లో ప్రథమం కోకోలో ద్వితీయం

**రామాయంపేట (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 8** రామాయంపేట మండలంలో ఎజిఎఫ్ మండల స్థాయి క్రీడలలో అక్కన్న పెట్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన బాలుర అండర్ 14 విభాగంలో ఖో ఖో మరియు వాలీబాల్ నందు ప్రథమ స్థానం సాధించారు. బాలికల అండర్ 17 విభాగంలో వాలీబాల్ నందు ప్రథమ స్థానం మరియు ఖో ఖో లో ద్వితీయ స్థానం సాధించగా ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పి డి రవీందర్ ను అభినందించారు. సెప్టెంబర్ 3, 4 కబడ్డీ కొక్కో పోటీలు నిర్వహించగా సెప్టెంబర్ ఆరో తారీఖున వాలీబాల్ క్రీడలను నిర్వహించారు జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగరాజు రామాయంపేట పిడి కిరణ్ నాగ చందర్ నిర్వహణలో రామాయంపేట బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన పోటీల్లో వాలీబాల్ ద్వితీయ స్థానంలో రామాయంపేట బాలురు నిలిచారు.





### రాష్ట్ర యోగ ఛాంపియన్షిప్‌లో

# మెరిసిన సిద్ధిపేట జిల్లా క్రీడాకారులు

- జాతీయ పోటీలకు ఏడుగురు ఎంపిక



**సిద్ధిపేట, సెప్టెంబర్ 8,( ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో జరిగిన 6వ తెలంగాణ రాష్ట్ర యోగ ఛాంపియన్షిప్ పోటీల్లో సిద్ధిపేట జిల్లా యోగా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరచి మెరిశారు. ఈ పోటీల్లో సిద్ధిపేట క్రీడాకారులు మొత్తం 7 బంగారు పతకాలు, 3 రజత, 1 కాంస్య పతకం సాధించి జిల్లా క్రీడా సత్తాను చాటారు. అండర్-14 బాలుర విభాగంలో ముగ్గురు, అండర్-17 బాలుర విభాగంలో ఇద్దరు , అండర్-14 బాలికల విభాగంలో ఇద్దరు, జూనియర్ బాలికల విభాగంలో ఇద్దరు ఈ విజయాలతో సిద్ధిపేట జిల్లా నుండి ఏడుగురు యోగ క్రీడాకారులు జాతీయ పోటీలకు అర్హత సాధించారు. జూనియర్ పోటీలు సెప్టెంబర్ 28 నుండి ఆంధ్రప్రదేశ్‌లో, సబ్ జూనియర్ పోటీలు నవంబర్‌లో మహారాష్ట్రలో జరగనున్నాయి. నిర్మల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులను తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ 7 బంగారు పతకాలు సాధించడం గర్వకారణమని, ఇది గురువుల కృషి, క్రీడాకారుల సాధన ఫలితమని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి, హరిప్రసాద్, చీఫ్ పేట్రన్ చిప్ప ప్రభాకర్, గౌరవాధ్యక్షులు కొమరవెల్లి అంజయ్య తదితరులు విజేతలను అభినందించారు. ఈ పోటీలకు టెక్నికల్ డైరెక్టర్‌గా తోట సతీష్, టెక్నికల్ అఫీషియల్స్‌గా తోట సంధ్య, రాధిక, రజిని, కిషన్, జట్టు మేనేజ్‌మెంట్‌గా పూజ, సింధు, మనీషాలు వ్యవహరించారు.

# సిద్ధిపేటలో మున్సిపల్ పనితీరు భేష్

- కితాబు నిచ్చిన నాగారం మున్సిపల్ కమిషనర్ బృందం



**సిద్ధిపేట, సెప్టెంబర్ 8, (ప్రజాజ్యోతి) :** సిద్ధిపేట మున్సిపల్ పనితీరు బాగుందని నాగారం మున్సిపల్ కమిషనర్ బృందం కితాబు నిచ్చారు. నాగారం మున్సిపల్ కమిషనర్ , సిబ్బంది సిద్ధిపేట పట్టణాన్ని సందర్శించారు. మొదటగా పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ అశ్రిత్ కుమార్ వారికి స్వాగతం పలికారు. అనంతరం అధికారులు పట్టణంలోని స్వచ్ఛ బడి, లింగారెడ్డిపల్లి కంపోస్టు యార్డ్, బుస్సాపూర్ రిసోర్స్ పార్క్, స్లాటర్ హౌజ్, %ణ=జజ% లను పరిశీలించారు. స్వచ్ఛ బడిలో అధికారులు చెత్త సేకరణ విధానాలు, తడి%-%పొడి%-%హానికరమైన చెత్త వేరు చేయడం, వ్యర్థాలతో సంపద సృష్టి, గృహాల్లో ఎరువుల తయారీ, సేంద్రియ ఎరువులతో పూలు, కూరగాయల సాగు వంటి అంశాలను డిజిటల్ క్లాస్‌రూమ్‌లో వీక్షించారు. వ్యర్థాలతో తయారు చేసిన ప్లాస్టిక్ ఇటుకలు, టైల్స్, పాత సైకిల్ రిమ్స్‌తో నిర్మించిన ప్రహరీని కూడా పరిశీలించారు. సిద్ధిపేట మున్సిపాలిటీ ఇప్పటికే వార్డు స్థాయి స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసి, శుభకార్యాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్ల వాడకాన్ని నిషేధించిందని సిబ్బంది వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే సీసీ కెమెరాల ద్వారా గుర్తించి, అవగాహన కల్పించడం, పునరావృతమైతే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఇరుకోడ్ వద్ద 2 ఎకరాల విస్తీర్ణంలో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక స్లాటర్ హౌజ్‌ను అధికారులు సందర్శించారు. పట్టణంలో మాంసం విక్రయించే వ్యాపారులకు ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో స్టాళ్లు కేటాయించగా, వారు స్లాటర్ హౌజ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. మాంసం వ్యర్థాలతో గ్యాస్ ఉత్పత్తి చేసే ఆధునిక ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనితీరును కూడా అధికారులు వీక్షించారు. మాంసం వ్యర్థాలను కలెక్షన్ ట్యాంక్‌లోకి పంపి, అనరోబిక్ విధానంలో కుళ్లిపోయేలా చేసి గ్యాస్ ఉత్పత్తి చేసే విధానాన్ని సిబ్బంది వివరించారు. ఈ పర్యటనలో భాస్కర్ రెడ్డి , సంతోష్ కుమార్ , నాగేశ్వర్ రావు, వార్డు ఆఫీసర్లు, %హ్రా%లు,కౌన్సిలర్ దీప్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఉన్నత పాఠశాల

# పీచే రేగడిలో గురు పూజోత్సవం



**జహీరాబాద్, సెప్టెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా జరుపుకునే పండుగ గురు పూజోత్సవం. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే రేగడి యందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.రజినీ దేవి అధ్యక్షతన కె.కృష్ణ పాఠశాల తాజా మాజీ ఎస్ఎంసి అధ్యక్షులు చేతుల మీదగా ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలుతో పాటు ఉపాధ్యా యులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి వారికున్న ఉపాధ్యాయల పట్ల భక్తి గౌరవంతో పాటు వారి సేవ భక్తిని కే కృష్ణ చాటుకున్నారు. కార్యక్రమంలో భాగంగా తాజా మాజీ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కే కృష్ణ మాట్లాడుతూ పిల్లలను తల్లి దండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు ఆ పిల్లలను విద్యతోపాటు నైతిక విలువలు నేర్పుతూ నిరంతరం వారి వెంట ఉంటూ వారిని ప్రయోజకులుగా చేస్తారు. స్వార్థంలేని ఉపాధ్యాయ వృత్తిని ఎంత అభిమానించినా, గౌరవించిన తక్కువే అన్నారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి రజినీ దేవి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి కూడా ఉపాధ్యాయులను ఒక ఉన్నత మైన స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. దానికి నిదర్శనం ఆ వేదాలలో పురాణాల్లో లిఖించ బడిన శ్లోకం గురు బ్రహ్మము గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః అని గుర్తు చేశారు. కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రుల ది ఎంత కీలకపాత్రో అంతకంటే ఎక్కువ సమాజ నిర్మాణంలో కీలకపాత్ర గురువుల దే అని అన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య అని, విద్య లేనివాడు వింత పశువు అని పెద్దలు ఊరికే అనలేరు. గురువు యొక్క ప్రతిభను మేధాశక్తిని చూసి లాంటి సూక్తులను ఆనాడు అన్నారు. గురువు లేని సమాజం శూన్యం అని, గురువే విద్యార్థి యొక్క సర్వాంగ వికాసానికి మూల కారణమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సన్మానం గావింప బడిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు డి రజినీ దేవి తో పాటు పాఠశాల సహా ఉపాధ్యాయులు గురు లింగయ్య, షేక్ వలి, ఎల్సి మేడం, పద్మయ్య, శరణప్ప, స్వాతి మేడం మరియు కుమారి హెప్సిక ఉన్నారు.

### లేబర్ ఆఫీసర్‌ను

# కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు



**సిర్గాపూర్ సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు ఎం.రవి ఇతర మండల నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు నారాయణఖేడ్ నియోజకవర్గం ఇన్చార్జి లేబర్ ఆఫీసర్ యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. లేబర్ ఆఫీసర్ యాదయ్య తమ సమస్యలను పారష్కరించి కొత్త లేబర్ కార్డు అర్హులకు లేబర్ కార్డు జారీ చెయ్యాలని సిర్గాపూర్ మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు ఎం.రవి కోరారు. అయన వెంట నాయి బ్రాహ్మణ సంఘం ఎం.రాములు, ఎం.రాజు, ఎం.నరేష్, ఎం.అశోక్, సిర్గాపూర్ తాజా మాజీ సర్పంచ్ శంకరయ్య స్వామి, తదితరులు ఉన్నారు.

# రాజకీయ లబ్ధి కోసం చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి చూడడం సరికాదు



యాలాల్ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) : యాలాల్ మండలం చెన్నారం గ్రామంలో గత మూడు రోజుల కిందట తాగునీటి సమస్య నెలకొందని గల్లి ప్రజలు పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి మరియు అధికార పార్టీ నాయకులు సమస్యలను వెంటనే పరిష్కారం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ తాండూరు బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేకపోయినా మా సొంత డబ్బులతో ప్రజలకు తాగునీటిని అందించాలని ఎటువంటి సమస్య లేకుండా ఉండేందుకు సుమారుగా 80 వేల వరకు రూపాయలు ఖర్చు చేసి రెండు బోర్లను ప్లెస్సింగ్ ను చేయించడం సాటర్లను కొత్తవి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చిన్న సమస్యలను కూడా రాజకీయ లబ్ధి కోసం భూతద్దంలో పెట్టి చూడడం సరికాదని చెన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప అన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కరోజు నీళ్లు రాకపోతే రాద్ధాంతం చేయడం సరికాదని అన్నారు ప్రజలను రెచ్చగొట్టి రోడ్డుమీదికి తీసుకురావడం వెనుక ఇతర వ్యక్తులు ఉంటారని భావిస్తున్నట్లు అని తెలిపారు చెన్నారం గ్రామంలో ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ మీడియా సమావేశంలో చెన్నారం మాజీ సర్పంచ్ సాయిలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఏ భీమయ్య గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# డబ్బులు ఇవ్వకుంటే పురుగుల మందు తాగి చస్తాం

- ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఎదుట రైతుల ఆందోళన
- కంపెనీ గేటుకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

మేడ్చల్, సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి) : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ టాటా కంపెనీ వారు రైతులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోవడంతో కంపెనీ గేట్ కు తాళాలు వేసి, పురుగుల మందు డబ్బాలు చేతబట్టి సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు సిద్ధు యాదవ్, చంద్ర శేఖర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ మండలంలోని భాజిపల్లి గ్రామంతోపాటు పక్కనున్న మరో గ్రామానికి చెందిన పలువురి రైతుల పొలాలలు వరి పంటలు పండించేందుకు ర్యాలీస్ టాటా కంపెనీ అగ్రిమెంట్ కుదుర్చుకుందన్నారు. ఇందులో భాగంగా గత సంవత్సరం నవంబర్ నెలలో కంపెనీ సీడ్ పంపిణీ చేయడంతో 100 ఎకరాలలో సాగు చేసి కంపెనీకి అందజేశామని చెప్పారు. కాగా పంటను అందజేసిన 40రోజుల్లోగా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఇప్పటివరకు వేయకుండా తమను నట్టేటా ముంచారని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీ చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా తమకు న్యాయం దక్కడం లేదని రైతులు వాపోయారు. తము కంపెనీకి రానుపోను ఖర్చులకు డబ్బులు వృధా అయితున్నాయి చెప్పుకొచ్చారు. ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుంటే తాము పురుగుల మందు తాగి చస్తామని 33 మంది రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# సంబురంగా వివేకానంద యూత్ వినాయక నిమజ్జన ఊరేగింపు



మేడ్చల్, సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి) : మేడ్చల్ పట్టణ పరిధిలోని గ్రామపంచాయతీ వద్ద వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి నిమజ్జనం ఊరేగింపు శనివారం యూత్ సభ్యులు ఘనంగా జరిపారు. నిమజ్జనం సందర్భంగా విఘ్నేశ్వరుడి చేతిలో 11 రోజులు పాటు పూజలు అందుకున్న లడ్డును వేలం పాటలో మేడ్చల్ పట్టణానికి చెందిన మిరియాల నవీన్ రూ.1లక్ష 5వేలకు కైవసం చేసుకోగా, గణనాథుడి మెడలో పూలందుకున్న మొదటి ధనలక్ష్మి మాలను కోటిరు సురేష్ జెన్ రూ.30 వేలకు స్వాధీనం చేసుకున్నారు, ద్వితీయ ధనలక్ష్మి మాలను ఆరే సన్నీ కుమార్ వంజరి రూ.35,555కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా.. వేలం పాటలో లడ్డు, ధనలక్ష్మి మాలలను కైవసం చేసుకున్న వారిని యూత్ సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు, చిన్నారులు, యువకులు డప్పు చప్పుళ్లకు చిందులేస్తూ గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. గత 44 సంవత్సరాలుగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నామని యూత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కానుకంటి వెంకటేష్, కాని కంటి వంశీ విజయ్, నివాస్ ముదిరాజ్,సుప్రీత్, సందీప్, పవన్, జర్నలిస్ట్ విశ్వ, నాని,భారత్,సాయి రాజశేఖర్, వరుణ్, అజయ్, ఆనంద్,సాయి, అఖిల్, సూరజ్,సాయి ముదిరాజ్, అఖిల్, కిట్టు,రఘు, నిఖిల్ రెడ్డి, అనిల్, రాజేష్ తదితర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# 16 నుంచి హెచ్ఐసీసీలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-25




హైదరాబాద్, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : ఈనెల 16 నుండి 18 వరకు నగరంలోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో భారత దేశంలోనే అతిపెద్ద ఇంధన సామర్థ్యంపై సమావేశం 24వ ఇంధన సామర్థ్య సమ్మిట్–25ను నిర్వహించనున్నట్లు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇది హైదరాబాద్‌లోని సీఐఐ సోహ్రాబ్జీ గోద్రేజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ, జీబీసీ) యొక్క ప్రధాన కార్యక్రమం అన్నారు. ఇది ఇంధన సామర్థ్య పద్ధతులను ముందుకు తీసుకెళ్లడానికి భారత్ తోపాటు విదేశాల నుండి ప్రధాన పరిశ్రమ సంఘాలు, ప్రముఖ సంస్థలతో పాటు పరిశ్రమ నిపుణులు, నాయకులు, ప్రభుత్వం, విధ్యావేత్తలు కలిసి ఒక ప్రధాన సమావేశం అన్నారు. ఈ సమ్మిట్ 2,500 కు పైగా ప్రతినిధులను ఒకచోట చేర్చి 100 కు పైగా ప్రముఖ వక్తలతో 18 కి పైగా పరిశ్రమ రంగాలను కవర్ చేస్తుందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

యాలాల్ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



యాలాల్, సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ లిస్ట్ జాబితా సవరణ పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో పుష్పలీల ఎంపీ ఓ యాదయ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ఓటర్ లిస్ట్ జాబితాను రూపొందిస్తామని అన్నారు వెంటనే ఆయా గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు వీటిలో పార్టీల తరఫునుండి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని సూచించారు అనంతరం బిఆర్ఎస్ యాలాల మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు ఈరోజు జరిగిన సమావేశానికి కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ నాయకులు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకపోవడం మే నిదర్శనం అన్నారు సమావేశానికి వచ్చేముందు ఒకరోజు ఓటర్ లిస్ట్ ను ప్రతి పార్టీ అధ్యక్షులకు అందిస్తే వాటిలో పరిశీలించిన తర్వాత ఏవైనా అభ్యంతరాలు ఉంటే చెప్పడానికి ఉంటాయి కాబట్టి అది చేయలేదని అన్నారు ఇప్పటినుంచైనా ఆ విధంగా జరిగేలా చూడాలని సూచించినట్లు తెలిపారు ఈ సమావేశంలో యలల మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ యాలాల వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు వడ్డె రాములు టీఆర్ఎస్ నాయకులు రాగాపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య ఆకుల బసవరాజ్ లాలూ యాదవ్ కృష్ణ కుమార్ రఘు రెడ్డి సిపిఎం పార్టీ నాయకులు యు మల్కయ్య యు బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిలపై అసత్య ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావును పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్



మోమిన్ పేట్ సెప్టెంబర్ 8( ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా మోమీన్ పేట్ మండలంలో తహసీల్దార్ అఫిస్ నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నీరసన గోర్ సేన లంబాడి హక్కుల పోరాట సమితి బంజారా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ ములనివాసులు భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందినము, 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931 లో నిజాం రాజులు చేపట్టిన కులగణన లో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయశభల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ – 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19 గా చేర్చాబడ్డారు అయితే ఒకే రాష్టంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన లంబాడిలను సుమారు 25 సమ త్సరాలు గిరిజన జాబితాలో చేర్చకపోవడానికి అప్పటి కాంగ్రెస్ పార్టీ లంబాడిలను ఘోరమైన అన్యాయం చేసింది అని అన్నారు. 1969 కే చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గారి నెత్రుత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభ ల ఆమోదం తో ద షెడ్యూల్ క్యాస్ట్ అండ్ ద షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ %దీళి 108 ళితీ%1976)తేదీ :సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో స క్రమ సంఖ్య 29 గలో చేర్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ తాను గద్దెనెక్కనని అనేక సభలలో ప్రకటించారు. కానీ 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకున్నారు. తేదీ 24/07/2025 నా వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..? దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లంబాడిలకు సమాధానం చెప్పాలన్నారు. దీనిపై బి ఆర్ ఎస్, బీజేపీ ల వైఖరి కూడా ఎటువైపో..? సమాధానం చెప్పాలి అని అన్నారు ఈ కార్యక్రంలో గోర్ సేన వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామావత్ నవీన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్,చిట్టంపల్లి తండా మాజీ సర్పంచ్ కాశిరం నాయక్, వడిత్యా రవీందర్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టేకులపల్లి మాజీ సర్పంచ్ దీప్లా నాయక్,గోపాల్ నాయక్, గుడుపల్లి గణపతి నాయక్, లచ్చనాయక్ తండా, చందర్ నాయక్, కాస్లాబది తండా రాజు నాయక్, బన్సీలాల్ నాయక్, విద్యార్థులు, మోమిన్ పేట మండల తండల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాణిక్ రావు వర్ధంతి వేడుకలు

- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అభిమానులు
- మాణిక్ రావు సేవలు మరువలేనివి – రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్






తాండూర్ సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : మాజీమంత్రి యం మాణిక్ రావ్ 9వ వర్ధంతి వేడుకలు తాండ్ర పట్టణంలోని యంపీటీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. చించోల్లి రోడ్డు మార్గంలోని మణిక్ రావ్ విగ్రహానికి పూలమరలు వేసి నివాళులు అర్పించారు.


అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీటీ ఫంక్షనల్ నందు ఏర్పాటు చేసినా సభలో మాణిక్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేదలను అక్కున చేర్చుకుని ఏ ఒక్క పేద కుటుంబం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ప్రాణం ఉన్నంతవరకు సేవ చేశారని గుర్తు చేశారు. అంతే కాకుండా ఎంతో మంది యువతకు రాజకీయ గురువుగా మాణిక్ రావు కృషి చేశారని చెప్పారు. తాండూర్ నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమ అభిమానాలు వెలకట్టలేని అని చెప్పారు.

తాండూరు పట్టణంలో అత్యంత విలువ కలిగిన భూమిని విద్యా వికాస్ ట్రస్ట్ కు కేటాయించిన నాయకుడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, జనార్దన్ రెడ్డి ఉత్తమ్ చంద్, దార సింగ్, అలీం, నాగప్ప, సర్దార్ ఖాన్, జగదీష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరున్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవము

తాడి బోయిన రామస్వామి





శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి): చందానగర్ పరిధిలో గల న్యూ గుడ్ షెపర్డ్ చెవిట,మూగ హైస్కూల్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ (నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు,షార్ప్ నర్లు, ఎరేజర్లు మొదలగునవి) పండ్లు, బిస్కెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ...మానవుని సర్వతోముఖాభివృద్ధి కేవలం విద్య తోటే సాధ్యం అని అన్నారు. ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటు తనానికి కారణం నిరక్షరాస్యత అని భావించి యుఎన్ఈఎస్ సిఓ వారు తేదీ: 08-09-1967 నుండి అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రపంచమంతటా ఒక ప్రత్యేకమైన నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడం దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం విద్య ప్రాథమిక హక్కుగా వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో కీలక భాగమే అని తెలియజేయడం అని అన్నారు. అక్షరాస్యత అనగా చదవడం, వ్రాయడం,అర్థం చేసుకోవడం లాంటివి.ఈ కార్యక్రమం వ్యక్తిగత సాధికారత మరియు సామాజిక పురోగతికి మూల స్తంభం. ఇటీవలి కాలంలో సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. విద్య, ఉపాధి, అభివృద్ధి అవకాశాలకు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా దూరంగానే ఉన్నారు. భారతదేశంలో మిజోరాం, త్రిపుర, లక్షద్వీప్, కేరళ మొదలైన రాష్ట్రాలు అక్షరాస్యతలో ముందంజలో ఉన్నాయి. బీహార్,అరుణాచల ప్రదేశ్,రాజస్తాన్ అట్టడుగున ఉన్నాయి. ప్రపంచంలోని దేశాలలో అండోరా దేశం 100% అక్షరాస్యతతో ఉంది. భారతదేశంలో అక్షరాస్యత నిష్పత్తి 80.9% ఉండగా అందులో పురుషులు 87.2%, మహిళలు 74.6% ఉన్నారు.ప్రపంచ జనాభాలో 86% మంది అక్షరాస్యులుగా ఉన్నారు.చదువుకు వయసుతో నిమిత్తము లేదు.భారతదేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వంతో పాటు పౌర సమాజం కూడా కృషి చేయాలి. అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సి,అధ్యాపకులు శోభ,అంజలి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి,పాలం శ్రీను, విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల మెయిన్ రోడ్డు మరమ్మతులు చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల మెయిన్ రోడ్డు పూర్తిగా గుంతల మయమై పోవడంతో వాహనదారులు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే సీసీ ప్యాచ్ వర్క్ పనులను చేపట్టమని ఆదేశించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి ప్యాచ్ వర్క్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పనులను పరిశీలిస్తూ.. ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు, ప్రజాప్రతినిధులు ఇటీవల తన దృష్టికి తీసుకొని రావడంతో వెంటనే అధికారులకు ఆదేశించి నల్లగండ్ల మెయిన్ రోడ్డు సీసీ ప్యాచ్ వర్క్ పనులను ప్రారంభించి పరిశీలించానని పేర్కొన్నారు.

# పరిగి గురుకులాల్లో అధ్యాపకులను వెంటనే నియమించాలి







పరిగి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : తల్లిదండ్రులం అందరం కలిసి చందాలు వేసుకొని ఆర్థిక సాయం చేస్తాం, మా పిల్లలకు చదువు చెప్పండి అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిగి తుంకులగడ్డ గిరిజన బాలిక కళాశాలలో పాఠాలు చెప్పడానికి అధ్యాపకులు లేరని విద్యారులు, వారి తల్లిదండ్రులు వచ్చి అడిగిన, ఎవరు స్పందించడం లేదని, కళాశాల బయట కూర్చొని నిరసన తెలియజేశారు. గురుకులలో అధ్యాపకులు లేని విషయమై స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసికొని వెళ్లినా వారు స్పందించడం లేదని, ఈ విషయం పై అధికారులకు ఎవరు నోరు మెదపడం లేదని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు కావున సంబంధిం చిన అధికారులు వెంటనే అధ్యాపకులను భర్తీ చేయాలని వారు కోరారు.

# కాంగ్రెస్ యువ నాయకుడు మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





తాండూర్ సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్య కర్తల మధ్యఘనంగా నిర్వహించారు. సోమ వారం రోజు పట్టణంలోని ఆయన నివాసంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిల సమక్షంలో మైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు చెప్పారు. పలువురు అభిమానులు మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు, పెద్దేముల్ మండలాలకు చెందిన అభిమానులు పార్టీ కార్యకర్తలు తన పైన ఉన్న స్నేహ అభిమానం మరువలేనిదని అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ పటేల్ రాంరెడ్డి, అంతారం సుబాన్ రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి,మల్లేశం, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాణిక్ రావు సేవలు మరువలేనివి

- సమాధి వద్ద నివాళులు అర్పించిన శశి ప్రభ



తాండూర్ సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి : మాజీ మంత్రి దివంగత నేత మాణిక్ రావు సేవలు మరువలేనివని ఆయన భార్య శశి ప్రభ గుర్తించారు. సోమవారం రోజు తెలంగాణ ప్రభుత్వ ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి, తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ లు లక్ష్మారెడ్డి, తాటికొండ స్వప్న, బిసి కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, పలుకులు పలువురు అభిమనులతో కలిసి చించోల్లి రోడ్డు మార్గంలో గల మాణిక్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు పట్టణంలో పీపుల్స్ డిగ్రీ కళాశాల స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారని చెప్పారు. విద్యా వికాస్ ట్రస్టు కింద ఉన్న భూమిని కాపాడుకునే బాధ్యత అందరి పైన ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకులలను పట్టించుకోని ప్రభుత్వం..

- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్



పరిగి, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి) : పరిగి తుంకలగడ్డలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో గత మూడు నెలలుగా మ్యాథమేటిక్స్, కేమిస్ట్రీ ఫ్యాకల్టీ లేక విద్యార్థులకు తరగతులు జరగడమ లేదని విద్యార్థుల తల్లి తండ్రులు మోర పెట్టుకుంటున్నారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్యాకల్టీ ఉంటేనే తమ పిల్లలు ఉత్తీర్ణత సాధిస్తారని లేనిచో తమ పిల్లల భవిష్యతు నాశనం అవుతుంది అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. మూడు నెలల నుండి విద్యార్థులు ఫ్యాకల్టీ కోసం రోడ్డుకేక్కి నిరసన ధర్నా చేసిన విషయం ఈ జిల్లా లోని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కు కూడా తెలిసిన విషయమే కావున తక్షణమే గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఫ్యాకల్టీ ని భర్తీ చేసి విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలని అన్నారు. లేని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయంను లంబాడి హక్కుల పోరట సమితి ఆధ్వర్యంలో ముట్టడి చేస్తాం అని అన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు

కొడిమ్యాల,సెప్టెంబర్ 08,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు ప్రారంభించారు.హార్ట్ ఫుల్ నెస్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్ మంచాల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులు మూడు రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు.ప్రతి విద్యార్థి ధ్యానం పైన



అవగాహన కలిగి ఉండాలని,నిత్యం ధ్యానం చేయడం వల్ల అనేక శారీరక,మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చని తద్వారా చదువుపైన ఏకాగ్రత సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణు,కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ తిరుపతి,అధ్యాపకులు,ఆఫీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన

- 110 మంది హాజరు, ఆపరేషన్ కు 38 మంది ఎంపిక
- ఉచితంగా ఆపరేషన్, మందులు, అద్దాలు, భోజనం ఉచితం
- శిబిరానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు
- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 8( ప్రజా జ్యోతి) రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన వచ్చింది. వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు శిబిరం నిర్వహించారు. డాక్టర్లు చింతల ప్రభాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ బృందం ఆధ్వర్యంలో 110 మందికి రక్త, కంటి పరీక్షలు చేయగా, 38



మంది ఆపరేషన్ కు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకువస్తామని తెలిపారు. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇస్తారని, బోజన సౌకర్యం కూడా ఉంటుందని వివరించారు.ఈ వైద్య శిబిరానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృత్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరంలో లయన్ బచ్చు వంశీకృష్ణ, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందిని సన్మానించిన మైనార్టీ నాయకులు.

ఎల్లారెడ్డిపేట (సెప్టెంబర్ 8 ) ఎల్లారెడ్డిపేట మండల గత మూడు రోజుల్లో నుంచి నిమజ్జన కార్యక్రమాలు మునిపెన్నడూ లేని విధంగా శాంతి భద్రతలకు పర్యవేక్షించి, ఎలాంటి ఇలా అవాంఛనీయ సంఘటనలు ,కలగకుండా ప్రజలతోనూ సమైక్యంగా మెదులుతూ నిమజ్జ నా కార్యక్రమాన్ని పూర్తి చేసిన పోలీసుల కు, ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా వారిని ఎల్లారెడ్డిపేట మైనార్టీ నాయకులు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నార బి శ్రీనివాస్



గౌడ్, ను స్థానిక ఎస్సై రాహుల్ రెడ్డిని ,పూలమాలలు చాలువాతో సన్మానించి గుర్తుగా భగవద్గీతను అందజేశారు .సందర్భంగా ప్రమోషన్ పొందిన ఏఎస్ఐ పాషా, అనే కానిస్టేబుల్ సన్మాని ంచి ఖురాన్ అందజేశారు .ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు చాంద్ ,మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యు జాకీర్ లాల్ మహమ్మద్ హైమాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా పై సమావేశం

మంథని, సెప్టెంబర్ 08 (ప్రజాజ్యోతి): రానున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ఓటర్ల జాబితాలను మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రదర్శించారు. జాబితాలో ఏదైన వాదనలు, అభ్యంతరాల గురించి సోమవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండలం లోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# జీవితమే గొప్ప గురువు, అనుభవమే నిజమైన పాఠశాల

### గతాన్ని అర్థం చేసుకున్నవాడు భవిష్యత్తును నిర్మించగలడు

గొల్లపల్లి, సెప్టెంబర్ 8 (ప్రజా జ్యోతి) నేటి యుగం లో మనిషి ఈ లోకంలో పుట్టింది యాదృచ్ఛికం కాదు ఒక గమ్యంతో కానీ ఆ గమ్యాన్ని చేరుకోవడం కోసం ఎన్నో మార్గాలను అన్వేషిస్తూనే ఉంటాడు చదువులు, సాహిత్యం, మతగ్రంథాలు, జ్ఞాన సంపద ఇవన్నీ అవసరమే అయినప్పటికీ మనిషికి అత్యంత విలువైన పాఠం నేర్పేది అతను ఎదుర్కొన్న అనుభవాలే ఒకసారి మన జీవితాన్ని వెనక్కి తిప్పి చూస్తే మనం ఎక్కడ సరిగ్గా నడిచామో ఎక్కడ జారిపడామో ఎక్కడ ఆగిపోయామో స్పష్టంగా తెలుస్తుంది ఆ పాఠాలే మనల్ని భవిష్యత్తు వైపు తీసుకెళ్లే పునాది రాళ్లు అవుతాయి జీవితం అనేది అనేక పరీక్షలతో కూడిన ఒక పెద్ద విశ్వవిద్యాలయం ఇక్కడ ప్రతీ అనుభవమే ఒక సబ్జెక్టు ప్రతీ తప్పే ఒక ఎగ్జామ్ ప్రతీ విజయం ఒక రిజల్ట్ చదివే పుస్తకాలు మనకు జ్ఞానం ఇస్తాయి కాని అనుభవం ఇచ్చే జ్ఞానం జీవితాంతం మనతో పాటు ఉంటుంది ఇది తాత్కాలికం కాదు సామాజిక కోణంసమాజంలో మనం ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో మన



అనుభవాలు నేర్పుతాయి మనం చేసిన ఒక తప్పు వల్ల ఒక కుటుంబం నష్టపోయిందని చూస్తే దానిని మళ్లీ చేయకూడదనే జాగ్రత్త మనకు కలుగుతుంది మనం చేసిన ఒక మంచి పని వందల మందికి ఉపయోగపడితే అలాంటి పనులను మరల చేయాలనే ఉత్సాహంపెరుగుతుందిసమాజంమన ప్రవర్తనతో మలచబడుతుంది ప్రతి వ్యక్తి తన గత అనుభవాలను విశ్లేషించి, సమాజానికి ఆదర్శంగా నిలిస్తేనేనిజమైనమార్పుసాధ్యమవుతుంది ఆధ్యాత్మిక కోణం సనాతన ధర్మం చెబుతున్న ఒక గొప్ప సూత్రం ఏమిటంటే తప్పిదం చేసినవాడు పాపి కాదు, అదే తప్పును పునరావృతం చేసినవాడే నిజమైన పాపి అవుతాడు మన తప్పులనుసరిదిద్దుకోవడంమనలోని దుర్గుణాలను తొలగించుకోవడం మనలోనిసత్ప్రవర్తనను పెంపొందించుకోవడం అనుభవంతోనే సాధ్యమవుతుంది శాస్త్రాలు ఒక మార్గం చూపుతాయి కానీ మనసులో నిజమైన మార్పు అనుభవంతోనే వస్తుంది ప్రతి పరీక్షలో ప్రతి ఓటమిలో దేవుని సంకేతం దాగి ఉంటుంది వాటిని గ్రహించినవారే ఆధ్యాత్మికంగా ఎదుగుతారుచట్టపరమైన కోణం భారత రాజ్యాంగం న్యాయ వ్యవస్థ కూడా మనిషికి తప్పు చేసినప్పుడు రెండవ అవకాశం ఇస్తుంది జైలు శిక్ష కూడా శిక్షించడమే లక్ష్యంగా కాకుండాసంస్కరించడమే ప్రధాన లక్ష్యం అంటే సమాజం మన అనుభవాల ద్వారా నేర్చుకోవాలని కోరుతోంది తప్పు చేసినవాడిని శిక్షించడం కంటే అతను దాని ద్వారా పాఠం నేర్చుకోవడం మరింత ముఖ్యమని చట్టవ్యవస్థ గుర్తిస్తోంది ఇది మన అనుభవాలకే ఇచ్చిన గౌరవం అందువల్ల మనిషి జీవితం పుస్తకాలతో మాత్రమే మలచబడదు తనఅనుభవాలతోనే నిజమైన జ్ఞానం పొందుతాడు కాబట్టి ఎప్పటికప్పుడు మన గతాన్ని పునరాలోచన చేసుకుంటూ దానిలోని మంచి పాఠాలను భవిష్యత్తుకు ఉపయోగించుకుంటే మనజీవితంసార్థకమవుతుంది.

అనంతుల భూమయ్య
సామాజిక కార్యకర్త,
మానసిక కౌన్సిలర్,
సనాతన ధర్మ విశ్వాసి, గొల్లపల్లి

## మహాలయ అమావాస్య, పితృఋణానికి ప్రతీక, ధర్మబోధకు పునాది

గొల్లపల్లి, సెప్టెంబర్ 8, 2025 (ప్రజా జ్యోతి)

భారతీయ సనాతన సంప్రదాయంలో మహాలయ అమావాస్య ఒక మహత్తర ఆధ్యాత్మిక దినమని గౌరవప్రదంగా



భావిస్తారని, ఇది పితృదేవతలకు అర్పించే శ్రద్ధా ఘడియ అని అనంతుల భూమయ్య మా ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసానికి ముందు పక్షం అంటే పితృపక్షం, ఆ కాలంలో చివరి రోజు మహాలయ అమావాస్యగా వస్తుందని ఆయన వివరించారు. ఈ రోజు పితృతర్పణం, పిండప్రదానం, శ్రద్ధకార్యాలు చేయడం వలన పితృదేవతలు సంతృప్తి చెంది సంతానానికి సుభిక్షం కలుగుతుందని భూమయ్య గారు అన్నారు. సనాతన ధర్మంలోని మూడు ఋణాల్లో పితృఋణం ప్రతి మనిషికి పుట్టుకతోనే ఏర్పడుతుందని, తల్లిదండ్రులు, తాతముత్తాతలు మనకు శరీరాన్ని, జీవనాధారాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. మహాలయ అమావాస్య రోజున పితృకార్యాలు చేయడం ద్వారా ఆత్మశాంతి కలిగి, భవిష్యత్తు తరాలు ఆశీర్వదించబడతాయని ఆయన చెప్పారు. ఉదయం పవిత్ర స్నానం చేసి, తర్పణం చేయడం, పిండప్రదానం చేసి గోవు, కాకి, కుక్కలకు అన్నం పెట్టడం, పేదలకు భోజనం పెట్టడం వలన అపూర్వ పుణ్యం లభిస్తుందని వివరించారు. ధాన్యం వస్త్రం, దీపం, పంచపాత్ర దానం ఈ రోజున ప్రత్యేక ఫలితాన్నిస్తుందని అన్నారు. కేవలం మహాలయ అమావాస్య రోజే కాకుండా ప్రతిరోజూ చిన్న ఆచారాలు పాటించడం అవసరమని భూమయ్య గారు సూచించారు. గంగాజలం చల్లడం, పూర్వీకులను స్మరించడం, తల్లిదండ్రులను గౌరవించడం, కాకులకు అన్నముక్క పెట్టడం ఇవే నిజమైన శ్రద్ధ అని పేర్కొన్నారు. పేదలకు, అనాధాశ్రమాలకు అన్నదానం చేయడం కూడా పితృదేవతలకు చేసే మహా పూజలతో సమానం అని తెలిపారు. నేటి యువతకు ఈ అమావాస్య ఒక గొప్ప బోధనని ఆయన వివరించారు. పూర్వీకులను గౌరవించడం కేవలం ఆచారపరమైన కర్తవ్యమే కాదు, అది ప్రతి యువకుడి జీవన విధానంగా మారాలని ఆయన అన్నారు. పెద్దలను గౌరవించడం తల్లిదండ్రుల ఆజ్ఞను పాటించడం, వారి ఆశయాలను నెరవేర్చడం పితృసేవలో భాగమని భూమయ్య గారు స్పష్టం చేశారు మనకు లభిస్తున్న విద్య, సంపద జ్ఞానం అన్నీ పూర్వీకుల త్యాగాల వలననే అని ఆయన నొక్కి చెప్పారు. చివరగా అనంతుల భూమయ్య అన్నారు మహాలయ అమావాస్య మనకు ఇచ్చే సందేశం చాలా లోతైనది. పితృదేవతలను గౌరవించు వంశపారంపర్యాన్ని మర్చిపోకు నీ జీవితాన్ని ధర్మమార్గంలో నడిపించు ఇలా చేస్తే పితృదేవతలు సంతోషిస్తారు సనాతన ధర్మం నిలిచి ఉంటుంది సమాజం నైతికతతో నిండుతుంది.

## పాశుద్ధ్య కార్మికుడికి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మైనార్టీలు

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 7 ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుడు గురువారం రోజున మరణం పొందిన విషయము తెలుసుకొని బొప్పాపూర్ మజీద్ మైనార్టీలు,పంచాయతీ కార్మికుడైన మారుపాక పెద్దూరి బాలు ఎల్లయ్య, కుటుంబానికి 7000 రూపాయల ఆర్థిక సహాయము అందజేయడం



జరిగింది.జామా మసీద్ గ్రామ అధ్యక్షులు మహ్మద్ ఇర్ఫాన్ హుస్సేన్ , గత 20 సంవత్సరాలుగా గ్రామంలో పంపు మీద పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన .వీరి కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబము పెద్దదిక్కు ,కోల్పోయారని సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ సాహెబ్ ,మహమ్మద్ అశ్వాక్ ,మహమ్మద్ జాకీర్ ,హుస్సేన్, మహమ్మద్ గౌస్ ,అజిత్ షేక్ ,జాఫ్రా సయ్యద్ బీర్ షేక్ అజీముద్దీన్ను, తదితరులు ఆర్థిక సహాయాన్ని అందించారు.



## అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి.

**దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 08 ( ప్రజా జ్యోతి)

తీప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి.

రెవెన్యూ శాఖకు సంబంధించి 49, డీఆర్డీఓకు 32, గృహ నిర్మాణ శాఖకు 14, జిల్లా విద్యాధికారి కార్యాలయం 13, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఉపాధి కల్పన శాఖకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు, ఎస్డీసీ, డీసీఎస్ఓ కు మూడు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్పీ ఆఫీస్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీ మైన్స్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ పీఆర్, డీఐఈఓ, ఎల్డీఎం, మార్కెటింగ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి.

కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమర్జనంలు

**సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం**

**జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల, సెప్టెంబర్08,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ గత నెల 27వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం



జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖ,గంగపుత్రులసహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ అన్నారు గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటిఅవాంఛనీయసంఘటనలుజరగకుండానిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్స సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలుతెలియజేశారు జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారంవల్లగణేష్ఉత్సవాలునిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్పూర్తితో జరుపుకోవాలని కోరారు.

## తంగళ్ళపల్లి కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యాలయం ఆవరణలో గడ్డి,ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 8:(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో ,ఉపాధ్యాయులతో నేరుగా మమేకమయ్యారు.

కలెక్టర్ ముందుగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించి బోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ సరిగా పనిచేస్తుందో లేదో తెలుసుకున్నారు. తరువాత ఆయన అన్ని తరగతి గదుల్లోకి వెళ్లి బోధన ఎలా కొనసాగుతున్నదో పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది హాజరుపై కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా సీఈసీ విద్యార్థులకు స్వయంగా ఎకనామిక్స్ పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు అడిగి, విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు.విద్యాలయం ఆవరణలో గడ్డి, చెత్త, వ్యర్థాలు కనిపించడంతో వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విద్యాలయం మొత్తం ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.



## స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందీగా అమలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ,



సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని,విద్యా శాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్,సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు.గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్,ఇయర్ స్పెషలిస్ట్,డర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు.జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏ.ఎన్.సి. చెకప్ చేయించుకునేలా చూడాలని,పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు.మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి,వైద్య, ఆరోగ్య శాఖ వివిధ విభాగాల అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాస్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి

ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత





జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు.రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల వేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టీ.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.వి.వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి



నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పరిహారం ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు.రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్,వక్క,జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు.ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పొరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని,ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్,తహసీల్దార్ శ్వేత,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యాలయంలో కేతినేని హరీష్ చంద్ర పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి,నందమూరి తారక రామారావు వీరా అభిమాని కేతినేని హరీష్ చంద్ర



పుట్టినరోజు వేడుకలు సోమవారం ఖమ్మం జిల్లా టిడిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనం నుండి నాకు ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టమని ఎన్టీఆర్ కోసం ఏదైనా చేయగలనని ఎన్టీఆర్ నడిచిన బాటలోనే నేను నడవాలని పేదలకు అండగా ఉంటూ అనునిత్యం పేదలకు సహాయం చేస్తు, నిరుపేదలకు వెన్నంటి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,మహిళా నాయకురాలు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఎన్నికలలో 1535 అభ్యర్థులని గెలిపించండి

పినపాక, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):

బి టి పి ఎస్, కె టి పి ఎస్, వై టిపిఎస్ సొసైటీ ఎన్నికలలో, డైరెక్టర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని, సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎం ఏ వజీర్ అన్నారు. అభ్యర్థుల ప్రచారంలో భాగంగా, బి టి పి ఎస్ లోని



గౌరవ సభ్యులను ఉద్దేశించి ఎం ఏ వజీర్ ప్రసంగిస్తూ, కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీలో నాలుగు పర్యాయాలుగా, 1535 యూనియన్ బలపరిచిన అభ్యర్థులే,విజయం సాధించారని,అధ్యక్ష కార్యదర్శులుగా కూడా,1535 యూనియన్ అభ్యర్థులే. సొసైటీని నేటికీ అభివృద్ధి పథాన నడిపిస్తున్నారని సెప్టెంబర్ 10వ తేదీ న బుధవారం జరిగే ఎన్నికలలో కూడా 1535 యూనియన్ ప్యానల్ ని గెలిపించాలని, ఆయన అన్నారు. జనరల్ కేటగిరి నుండి పోటీ చేస్తున్న సిద్దెల హుస్సేన్ ( క్యాలిక్యులేటర్), దానం నరసింహారావు(పలక ), బండి నాగరాజు(బట్ట ), తుమ్మూరి విజయ్ కుమార్(కత్తెర), వల్లమల్ల ప్రకాష్(బ్రష్ ), దాసరి వీరమని(బకెట్ ), అక్కినపల్లి వెంకటేశ్వర్లు(ఫ్రై పాన్ ), ఈ సభ్యుల గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి,రాధాకృష్ణ,పుట్ట నాగేశ్వరరావు,రాము,శ్రీధర్, ఖాజ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

సోమవారం ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా



అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తూటికుంట్ల గ్రామ రైతులు అమరావతికి వెళ్ళు రోడ్డు నిర్మాణంలో 61, 64 సర్వే నెంబర్ వద్ద కొత్త బంధం చెక్ డ్యాం వరద నీళ్ళు వెళ్ళుటకు ఒక్క కానా మాత్రమే నిర్మిస్తున్నారని, అది సరిపోక మొన్న కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల మీద వెళ్లడం జరిగిందని, మరొక కానతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని దరఖాస్తు చేసుకోగా పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం బుర్హన్ పురంకు చెందిన యనమండల కృష్ణ బాబు,తన కుమారుడు యనమండల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రం కోసం మరణించారని, అమరుల కుటుంబాలకు ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగం తమ కోడలికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హారిక, తనకు ఎస్సి గురుకుల పాఠశాలలో 8వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్సి గురుకులాల జోనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన ఎం. సుశీల, తనకు సొంత ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ.ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఖ

## పినపాక మండలస్థాయి క్రీడా ఎంపికలు

పినపాక, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం లో సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలురు, బాలికలు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాంశాలలో మండల స్థాయి టీములను ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కొమరం



నాగయ్య తెలిపారు. పినపాక కరకగూడెం మండలాల మండల స్థాయి టీములతో 09.09.2025న జోనల్ స్థాయి టీమ్ ల ఎంపికకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ %>×% సురేష్ , పినపాక జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, ఆదినారాయణ, బాలరాజు, అనిల్ కుమార్ , రాములమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## హస్తం గూటిలో అరుదైన వజ్రం

- -గోడిశాల రామనాథం
- -ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన గోడిశాల రామనాథం.
- -ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలిచే సహాయకుడు.
- -పినపాకలో సేవా ప్రతిరూపంగా గుర్తింపు.
- -ఏడు సంవత్సరాల కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ప్రజల కోసం కృషి.

పినపాక, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):

పినపాక మండల ప్రాంతంలో ప్రజలకు అండగా నిలుస్తూ, ఆర్థికంగా వెనుకబడినవారికి తోడుగా ఉంటూ, ఎల్లప్పుడూ సహాయం చేసేందుకు ముందుండే గుణం కలిగిన నాయకుడే గోడిశాల రామనాథం.

ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తూ, పేదవారి ఇంటి బాట పట్టి వారి కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, నిత్యం సహాయం చేయడం ఆయన స్వభావం. విద్య, వైద్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి తనవంతు తోడ్పాటు అందించడంలో ఎల్లప్పుడూ ముందుండే గుణం ఆయనది.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సుమారుగా ఏడు సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీకి మాత్రమే కాకుండా ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేసిన అరుదైన ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందారు.

పేదవారికి చేయూతనివ్వడం, బాధలో ఉన్నవారికి భరోసా కల్పించడం, ఆపదలో ఉన్నవారికి వెన్నంటి నిలబడడం %-% ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి ప్రతిబింబాలు. అందుకే స్థానిక ప్రజలు ఆయనను "పినపాక హస్తం గూటిలో అరుదైన వజ్రం" అని పిలుస్తున్నారు.

ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గోడిశాల రామనాథం.

పినపాకలో అయన సేవా ప్రతిరూపం





పినపాక మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అస్త్రంలా నిలుస్తున్న నాయకుడు గోడిశాల రామనాథం. గత ఏడు సంవత్సరాలుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, ప్రజల మనసు గెలుచుకున్నారు. అయన పదవిలో ఉన్నంతకాలం రాజకీయ ప్రయోజనాల కన్నా ప్రజల సమస్యలపై దృష్టి సారించడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

రామనాథం జీవన విధానం పూర్తిగా ప్రజాసేవకే అంకితం అయినది . ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, పేద విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారుఎవరైనా సహాయం కోరితే, అందుబాటులో ఉంటూ వారికి తోడ్పాటు అందిస్తారు. "ప్రజా సేవకే నా జీవితం అంకితం" అనే నినాదాన్ని ఆయన తన నిత్యచర్యగా మలచుకున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ గ్రామాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం, అధికారులకు వాటిని తెలియజేయడం, అవసరమైతే తానే ముందుకు వచ్చి పరిష్కారం చూపడం రామనాథం ప్రత్యేకత. అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు. పాఠశాలలు, రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలుఏ సమస్య వచ్చినా పరిష్కారం చేయడమే ఆయన ధ్యేయం.



కాంగ్రెస్ పార్టీ బలహీనపడకుండా నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి కార్యక్రమంలో జనం పాల్గొనేలా చైతన్యం కలిగిస్తున్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడి, వారికి సరైన దిశానిర్దేశం అందించడం ద్వారా ఆయన మండల రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు. రామనాథం ఆర్థిక పరిస్థితి ప్రజాసేవలో తన జీవితాన్ని అంకితం చేసుకున్న గోడిశాల రామనాథం, నిజమైన ప్రజానాయకుడని చెప్పుకోవాలి. రాజకీయ ప్రస్థానం మొదలుకొని ఇప్పటి వరకు ఆయన ఒక రూపాయి కూడా సంపాదించుకోలేని స్థితిలో ఉన్నారు. పదవి, ప్రతిష్ట ఉన్నప్పటికీ వ్యక్తిగత ప్రయోజనం కోసం ఒక్క రూపాయి కూడా వాడుకోని ఆయన నిజమైన పరమార్థుడని ప్రజలు గుర్తిస్తున్నారు.

ఇంటి పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. తన ఇంటికి రంగులు వేయించుకునే స్తోమత లేకపోయినా, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ఎప్పుడూ ముందుంటారు. తన ఆర్థిక ఇబ్బందులను పక్కన పెట్టి, బలహీన వర్గాల పట్ల కరుణ చూపుతూ, వారికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.ఆయన రామనాథం మాటల్లోనే చెప్పాలంటే ప్రజల కోసమే నేను పుట్టాను, ప్రజల కోసమే నా కృషి. కుర్చీ కోసం కాదు, సేవ కోసం నా జీవితం అంకితం. అని స్పష్టంగా తెలియజేస్తున్నారు.

## జానంపేటలో కొత్త కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం

-అభివృద్ధి నిధులు సిద్ధం

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, సెప్టెంబర్ 08(ప్రజాజ్యోతి):

పినపాక మండలంలోని జానంపేట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, తెలంగాణలో ప్రత్యేకంగా కాంగ్రెస్ మాత్రమే ప్రజల కోసం నిజమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. పినపాక నియోజకవర్గానికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే అభివృద్ధి పనులు మొదలవుతాయని వెల్లడించారు.

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు పథకం వంటి పథకాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ పాలనలో స్కాములు, దందాలు తప్పాయని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

హైదరాబాద్ ఫామ్‌హౌస్‌లను సొంతం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని అమ్ముకునే ప్రయత్నం చేసిన వారిని ప్రజలు తిరస్కరించారని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే బ్రహ్మరథం పట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ హరీష్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి వెంకటరెడ్డి,కోర్స ఆనంద్, పార్టీ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి..

ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు- ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ- ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

## తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు.సమ్మక్క-సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేం ఏర్పాటు చేయనున్నట్లు- తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ- లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి.మరోవైపు ఎస్ఎల్‌బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ వద్ద 2 హెలిప్యాడ్‌లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.

## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్


మొదటిపేజీ తరువాయి..

పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి




పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

# భూముల కాపలాదారే కబ్జాదారుగా!..



### హెచ్‌ఎమ్‌డీఏ సైట్ సెక్యూరిటీగా చేరిన సంపత్

- కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కొల్లగొట్టి రియల్‌ఎస్టేట్ దందా
- బొల్లారం మున్సిపాలిటీ సర్వే నంబర్ 44 లో 300 గజాలు కబ్జా
- ఇక్కడ గజం విలువ 70 వేలు పై మాటే

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** హైదరాబాద్ పరిసరాల్లో భూదందాలు ఊహకు అందని స్థాయికి చేరాయి. ఇప్పుడు భూములను కాపాడాల్సిన కాపలాదారే కబ్జాదారుగా మారిన సంఘటన సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని చోటుచేసుకుంది, హెచ్‌ఎండిఏ సైట్ సెక్యూరిటీగా పనిచేస్తున్న సంపత్ అనే వ్యక్తి, ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేసి, గజం లక్షల రూపాయలకే అమ్మకాలు మొదలెట్టాడు.

**రెండు కోట్లపైగా విలువైన భూమి మింగేసి:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సరిహద్దులోని సర్వే నంబర్ 44లో 300 గజాల భూమిని కబ్జా చేసినా సంపత్, "నేను హెచ్ఎండిఏ లోనే పనిచేస్తున్నా%ూ% ఎలాంటి ఇబ్బందులు రావు" అంటూ బోగస్ పత్రాలతో కొనుగోలుదారులను వలలోకి దింపుతున్నాడు. అక్కడ గజం ధర 60%-%70 వేల మధ్య ఉండటంతో, కబ్జా చేసిన భూమి విలువ సుమారు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.

**అధికారుల నిర్లక్ష్యానికే ఫలితం:**

ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా %ఎవీణా% అధికారులు "వచ్చి చూస్తాం" అన్న మాట తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నిర్లక్ష్యం వల్లే సెక్యూరిటీ ఉద్యోగి ఇంత పెద్ద దందాకు తెగబడగలిగాడని స్థానికులు మండిపడుతున్నారు. "కాపలాదారే భూములను మింగేస్తే%ూ% మిగతావాళ్లను ఎవరు ఆపుతారు?" అని ప్రశ్నిస్తున్నారు.

**మాఫియా, అధికారుల కుమ్మక్కు?:**

ఓ ఆర్ ఆర్ పరిసర ప్రాంతాల్లో రియల్‌ఎస్టేట్ మాఫియా బలంగా పాతుకుపోయింది. మధ్యవర్తులు, నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసే గ్యాంగులుగా, కొంతమంది అవినీతికి దాసోహం అయినా అధికారుల మౌన సహకారంతో ప్రభుత్వ భూములు సిస్టమాటిక్‌గా కొల్లగొట్టబడుతున్నాయన్నది బహిరంగ రహస్యం.

**చట్టం ఎప్పుడు కఠినం అవుతుంది?:**

ప్రభుత్వ భూమి ఆక్రమణ క్రిమినల్ నేరం. అయినప్పటికీ %ఎవీణా%లోనే పనిచేసే ఉద్యోగి ఈ స్థాయిలో దందాలు జరపడం, ఇంకా కేసు నమోదు కాని పరిస్థితి "ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై బహిరంగ గా స్థానిక ప్రజలు,విమర్శలు చేస్తున్నారు, సంపత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే రేపు మరిన్ని ప్రభుత్వ భూములు మాఫియాకు బలి అవుతాయి" అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు



పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది.

హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళు తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం.

చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది.

కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

## బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

## బీసీ రిజర్వేషన్లపై ముందే చెప్పాం

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం



చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

## అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ- ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.






## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు: ఆర్డీవో జయచంద్రారెడ్డి

### అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు

తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 08
తూప్రాన్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో






యూరియాపై జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ యూరియాపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అవసరానికి తగినట్టుగా యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
రైతులు తమ భూమి విస్తీర్ణానికి సరిపడ యూరియా బస్తాలు మాత్రమే కొనుగోలు చేయాలని, దానికి అనుగుణంగానే టోకెన్ జారీ చేసి యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్నారని వివరించారు. రైతులు ప్రస్తుత పంట కాలానికి సరిపడ యూరియా బస్తాలు కొనుగోలు చేయాలని, ఆందోళనతో రాబోయే కాలానికి, ఎండాకాలం పంట కోసం కొంతమంది యూరియా బస్తాలు కొనుగోలు చేస్తున్నందున కృత్రిమ కొరత ఏర్పడుతుందని తెలిపారు. ఇలా చేస్తే బ్లాక్ మార్కెట్ చేస్తున్నట్టుగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రంగ కృష్ణ, ఎస్సై శివనందం, డీఈవో దేవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత సిగ్గుచేటు

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. ఇంత మొత్తంలో డ్రగ్స్ దొరకడం భారతదేశంలోనే ఇది రెండో ఘటన అని కేటీఆర్ తెలిపారు. గతంలో గుజరాత్‌లో 21వేల కోట్ల డ్రగ్స్ దొరికాయని కేటీ-ఆర్ గుర్తుచేశారు. దాని తర్వాత ఇప్పుడు హైదరాబాద్ చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికాయని తెలిపారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇంత డ్రగ్స్ పట్టు-కున్నప్పటికీ తెలంగాణ పోలీసులకు సమాచారం లేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ముడుపులు అందాయేమో, అందుకే చూసి చూడనట్టు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. లేదంటే ఎవరు పోస్టులు పెడుతున్నారు.. ఎవరు రీట్వీట్‌లు పెడుతున్నారో చూడటం, గణేశుల దగ్గర కేసీఆర్ పాటలు పెట్టిన డీజే బాక్సులు తీసుకుపోవడంలో బిజీగా ఉన్నారేమో అని ఎద్దేవా చేశారు.

## మొసలి కన్నీరు కార్చడంలో కేటీఆర్ దిట్ట

### ములుగు ఘటనపై మంత్రి సీతక్క ప్రకటన

హైదరాబాద్,సెప్టెంబర్ 8(ప్రజాజ్యోతి): ములుగు మల్టిపర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరిని విధుల్లోంచి తొలగించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీఆర్ వాడుకుంటు-న్నారని ఆరోపించారు. టీ-ఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పా-టైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు పక్రియ కొనసాగుతోందని తెలిపారు.



## పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యమిస్తుంది

- **కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపటటం**
- **సకల సౌకర్యాలతో మోడల్ స్కూళ్ల ఏర్పాటు**
- **విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా అడుగులు**
- **మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**
- **మోడల్ స్కూల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించిన మంత్రి**
- **28కోట్ల 45లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
- **టేక్మాల్ మండలంలో బీటీ రోడ్లకు శంకుస్థాపన**

టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి): పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తుందని, మోడల్ పాఠశాల మరియు కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. టేక్మాల్ మండలంలో విజయవంతంగా కొనసాగిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు పర్యటన సోమవారం టేక్మాల్



మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ముందుగా దానోర గ్రామంలో రూ.400.00 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు ను, టేక్మాల్ ధనురా రోడ్డు 300 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పటిష్టపరుచుటకు శంఖుస్థాపన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లుపల్లి తాండ మొరవని కుంట తండా యోగ్యతాండమీదుగా ఆర్ అండ్ బి రోడ్డు టు ఎల్లుపేట ఎక్స్ రోడ్ వరకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు తదుపరి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటాపూర్ తండా వరకు బిటి రోడ్డు , రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టిఏ సభ్యులు మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి సర్వాని సరోజ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ నెంబర్ సయ్యద్ యూసుఫ్, సుధాకర్, ఆకులు పాపయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగళ సంగయ్య, మండల కో



అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ భాషా, ఎమ్మార్వో తులసీరామ్, ఎంపీడీవో రియాజుద్దీన్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాన్ కిషన్ సుబేదార్, జోగిపేట ఆప్షన్ నెంబర్ షేక్ మజార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్ , కంకర భరత్ భూషణ్ చీలపల్లి రవిశంకర్, అందోల్ విట్టల్ ,సర్వాని లక్ష్మణ్ ,భక్తుల కిషోర్, మేతరి రవికుమార్ , ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరు బేష్

- **ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలి**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ**
- **టేక్మాల్ మండలం ఎల్లుపేటలో మంత్రి పర్యటన**
- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి**

టేక్మాల్ (ప్రజాప్రతినిధి): సోమవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలో పర్యటనలో భాగంగా ఎల్లుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వివిధ వైద్యాధికారులు సిబ్బందితో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఆదర్శంగా ఉందని , నాణ్యమైన వైద్య సేవలు ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా హెల్త్ క్యాంపులు నిర్వహించుకుంటూ ఫీవర్ సర్వే పటిష్టంగా అమలు కావాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా







వ్యవహరించాలని. వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, ఎమ్మార్వో తులసి రామ్, ఎంపీడీవో రియాజుద్దీన్, మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవ్య, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ హర్షిత, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ద్వారా మెరుగైన విద్యా ప్రమాణాలు సాధ్యం

- **ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి**
- **వారంలో 378 లబ్ధిదారులకు 3కోట్ల 88లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ**
- **జిల్లా కలెక్టర్ రాకుల్ రాజ్ వెల్లడి**

టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి):
:మండల పరిధిలోని దన్నురా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల





నిర్మాణ పురోగతి నీ పరిశీలించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒడి ఒడిగా బిల్లులు మంజూరు అవుతున్నాయని తొందరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా 378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఇల్లు బేస్మెట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 05 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్, ఎమ్మార్వో తులసి రామ్, గ్రామ మాజీ సర్పంచ్ గౌతమ్ రాజ్, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

### ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి

హైదరాబాద్,సెప్టెంబర్8:
పట్టణాల్లో కార్పొరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో




చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

## ఓటేయలేమని చెప్పడం విడ్డూరం

### ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంపై ఎంపి చామల

న్యూఢిల్లీ,సెప్టెంబర్8(ప్రజాజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికి సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు విధాలుగా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెరాసగా ఆవిర్భవించి తెలంగాణ సెంటిమెంట్‌కు దూరంగా భారత రాష్ట్రసమితిగా పేరు మార్చినప్పుడే.. తెలంగాణ అంశాన్ని ఆ పార్టీ మర్చిపోయిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఏ పార్టీకీ చెందిన వారు కాదని, ప్రజాస్వామ్యం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తికి ఓటు- వేయకపోవడం, ఎన్నికలకు దూరంగా ఉండటం చూస్తే లోక్‌సభ, రాజ్యసభలో కూడా భారత రాష్ట్ర సమితి అవసరం లేని పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

